ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily  తెలుగు దినపత్రిక

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 25-07- 2026 | సంపుటి: 17, సంచిక: 112, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

### జనావాసాల పరిధిలోనే

# ఇందిరమ్మ ఇండ్లు

## వివిధ శాఖల పరిధిలోని నిరుపయోగ స్థలాలను గుర్తించండి

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జూలై 24 (ప్రజాకలం) :
క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వివిధ శాఖలకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న స్థలాలను గుర్తించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో గుర్తించిన స్థలాల వివరాలను అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించి ఇప్పటికే గుర్తించిన నిరుపయోగ స్థలాలను తీసుకుని, వేరేచోట సంబంధిత శాఖలకు స్థలాన్ని కేటాయించాలని సీఎం ఆదేశించారు. జనావాసాలకు దూరంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తే.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. అలా కాకుండా పని ప్రదేశాలకు దగ్గరగా, జనావాసాల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేలా చూడాలన్నారు. దీని వల్ల నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారని తెలిపారు. క్యూర్ ఏరియాలో పలు నియోజకవర్గాల పరిధిలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో ఫ్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో నిర్మించనున్నారు. దీని నిర్మాణానికి దాదాపు 11 లక్షల రూపాయల ఖర్చవుతుండగా.. ప్రభుత్వం ఇందులో 5 లక్షల రూపాయల భారీ సబ్సిడీని అందిస్తోంది.

తరువాయి 2వ పేజీలో...

### పేపర్ లీక్ చేస్తే.. పదేళ్ల జైలు శిక్ష..

**10 కోట్ల జరిమానా**

పేపర్ లీక్ చట్టసవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం

10 ఏళ్ల జైలు శిక్ష, రూ. 1 కోటి జరిమానా

మంత్రివర్గ సమావేశం ఆమోద ముద్ర



న్యూఢిల్లీ, జూలై 24 :
నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం పేపర్ లీకులపై కీలక నిర్ణయం తీసుకుంది. పేపర్ లీకేజీపై కఠిన శిక్షలు విధించే బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్రమంత్రి జేపీ నడ్డా ప్రకటించారు. పేపర్ లీక్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తరువాయి 2వ పేజీలో...




### సింగరేణి విస్తరణకు ప్రజా ప్రభుత్వం

# పూర్తి మద్దతు

## రేర్ ఎర్త్ మినరల్స్ మైనింగ్‌లోకి సింగరేణి విస్తరించాలి

- సింగరేణి భవిష్యత్తుకు అండగా ప్రజా ప్రభుత్వం
- బొగ్గే కాకుండా.. కొత్త రంగాల్లోకి సింగరేణి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్, జూలై 24 (ప్రజాకలం) :
సింగరేణిని కాపాడుకోవడానికి, బలోపేతం చేయడానికి, అంతర్జాతీయ స్థాయికి విస్తరించడానికి ప్రజా ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతుగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి అభివృద్ధి కోసం ప్రభుత్వం తలుపులు 24 గంటలూ తెరిచే ఉంటుందని భరోసా కల్పించారు. రాబోయే 15 – 20 ఏళ్లలో ఇంధన రంగం స్వరూప స్వభావాలు పూర్తిగా మారబోతున్నాయని ఆయన అన్నారు. సోలార్, పంప్డ్ స్టోరేజ్, విండ్, హైడ్రోజన్, రేర్ ఎర్త్ మినరల్స్, బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలు పెరిగితే, క్రమంగా థర్మల్ విద్యుత్ మరియు బొగ్గు వినియోగం తగ్గే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కేవలం బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయాల వైపు చూడాలని చెప్పారు.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్



విదేశాల్లోని భారతీయుల రక్షణకు కేంద్రం

### ఎలాంటి చర్యలు చేపడుతోంది..?



గత కొన్నేళ్లుగా విదేశాల్లో భారతీయులపై దాడులు, నిర్బంధాలు పెరిగాయా..?

లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన కేంద్రమంత్రి

ఖమ్మం జులై 24 (ప్రజా కలం న్యూస్)
విదేశాల్లో సంక్షోభాలు, యుద్ధ వాతావరణం నెలకొన్నప్పుడు భారతీయ పౌరులను సురక్షితంగా రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో శుక్రవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు సమాధానం ఇచ్చింది. విదేశాల్లో భారతీయ పౌరులు, విద్యార్థులు, కార్మికులపై దాడులు, వేధింపులు, అక్రమ నిర్బంధం ఘటనలు గత మూడేళ్లలో పెరిగాయా? దేశాల వారీగా అటువంటి ఘటనల వివరాలు ఏమిటి?

తరువాయి 2వ పేజీలో...

# మోడీ.. జాగ్రత్తగా ఉండు..

## నిన్నూ.. నీ బీజేపీని తొక్కుతరు

యువత పోరాటానికి అండగా ఉండేందుకే నిరసన

మోదీ, అమిత్ షా కుర్చీలు అడిగారా.. అధికారం కోరారా

రాజకీయాలతో యువత పోరాటాన్ని మలినం చేయవద్దు

హైదరాబాద్, జూలై 24 (ప్రజాకలం) :
ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అణచివేతకు, దాష్టీకానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఇందిరాపార్కు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.... మోదీ, అమిత్ షా కుర్చీలు అడిగారా.. అధికారం కోరారా? రాజీనామా చేసి ప్రభుత్వాన్ని అప్పగించాలని యువత కోరారా? అన్యాయం జరిగిన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరానని వెల్లడించారు. విద్యార్థులకు




న్యాయం జరగాలని సోనమ్ వాంగ్ చుక్ నిరాహార దీక్ష చేపట్టారని వివరించారు. జవాబుదారీతనం, విద్య విధానంలో సంస్కరణలు

తరువాయి 2వ పేజీలో...

### ఢిల్లీ ఆందోళనల్లో

# అరాచక శక్తులు

## బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

మోదీని దించాలి.. రాహుల్ ను ప్రధాని చేయాలనేదే కాంగ్రెస్ ఆలోచన

నీట్ కు శ్రీరాముడికి సంబంధం ఏంటి?

హైదరాబాద్, జూలై 24 (ప్రజాకలం) :
విద్యార్థులకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ క్షమాపణ చెప్పారని కేంద్రమంత్రి బండి సంజయ్ హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరించారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రధాని నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారని వెల్లడించారు. నీట్ పేపర్ లీక్ అవ్వగానే వేగంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. నీట్ పేపర్ లీక్ చేసిన 17 మందిని అరెస్టు చేశామని సూచించారు. ఇన్ని రోజులు ఆందోళన ఎక్కడ లేదని తెలిపారు. విద్యార్థుల దీక్షకు ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని వెల్లడించారు. విద్యార్థుల ముసుగులో అసాంఘిక శక్తులు



చొరబడ్డారని బండి సంజయ్ ఆరోపించారు. మహిళా జర్నలిస్టు పట్ల కూడా అసభ్యకరంగా ప్రవర్తించారని, 118 మంది పోలీసులకు గాయాలయ్యాయని చెప్పారు. పోలీసులు సమన్వయంతో వ్యవహరించారని సూచించారు. పోలీసులు ఫైరింగ్ కూడా చేయలేదు, కేవలం లాఠీచార్జ్ చేశారని తెలిపారు. దెబ్బలు తిన్నవారిలో చాలా మంది విద్యార్థులు కాదన్నారు. నీట్ కు ఆర్టికల్ 370, ఆజాదీ కాశ్మీర్ కు సంబంధం ఏంటీ? అని ప్రశ్నించారు. నీట్ కు శ్రీరాముడికి సంబంధం ఏంటి అన్నారు.

తరువాయి 2వ పేజీలో...

### కాళేశ్వరం బ్యారేజీల భవిష్యత్ నిర్వహణపై

# కేంద్రానికి వెంటనే లేఖ రాయాలి

- అధికారులకు ఆదేశాలు
- జల్ శక్తి మంత్రిత్వ శాఖ, జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ నుంచి స్పష్టమైన సాంకేతిక మార్గదర్శకాలు కోరాలి
- ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకే ఇప్పటి వరకు ఫ్రీ-ఫ్లో మోడ్‌లో బ్యారేజీలు
- పూర్తి సాంకేతిక నివేదికల ఆధారంగానే తుది నిర్ణయం
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, జూలై 24 (ప్రజాకలం) :
కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల భవిష్యత్ నిర్వహణపై కేంద్ర ప్రభుత్వానికి వెంటనే సమగ్ర నివేదిక పంపాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ సూచించిన విధంగానే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మూడు బ్యారేజీలను ఫ్రీ–ఫ్లో (నీటి నిల్వ లేకుండా) విధానంలో నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్ పాటు పలువురు సీనియర్ ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## ఖమ్మం జిల్లా త్రాగునీటి అవసరాలకు గోదావరి జలాలు



– రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
– ఏన్కూరు కెనాల్ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఎం

2



## జనావాసాల పరిధిలోనే

# ఇందిరమ్మ ఇండ్లు

మొదటి పేజీ తరువాయి...

మిగిలిన 6 లక్షల రూపాయలను లబ్ధిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. ల్యాండ్ కాస్ట్‌ను మాత్రం పూర్తిగా ప్రభుత్వమే భరిస్తోంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7 వేల 680 ఫ్లాట్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాజేంద్ర నగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీం పట్నం, మల్కాజ్‌గిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్ నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ప్రభుత్వం తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించనుంది. సంబంధిత నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, డీజీపీ సీవీ ఆనంద్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు ఎన్.శ్రీధర్, వి.శేషాద్రి, రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హౌజింగ్ స్పెషల్ సెక్రెటరీ వీపీ గౌతమ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**డ్రగ్స్ నిరోధానికి కఠిన నిబంధనలు తీసుకురావాలి**

డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని ఉన్నతాధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి ఆయా సంస్థల యాజమాన్యాలను బాధ్యులను చేయాలని స్పష్టం చేశారు. క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు సంబంధించి ఏ ఘటనకైనా యాజమాన్యాన్నే బాధ్యులను చేయాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో క్యాంపస్ బయట జరిగే యాక్టివిటీని గుర్తించి సమాచారాన్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలకు అధికారంతో పాటు బాధ్యతను అప్పగించాలని తెలంగాణ సీఎం పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకునేలా చూడాలని అన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు విద్యాసంస్థల ఆవరణలో టోల్ ఫ్రీ నెంబర్, ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. గుర్తించడం, మాన్పించడం, శిక్షించడం.. ఈ మూడు దశలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం తెలిపారు. డ్రగ్స్ స్వీకరించి పట్టుబడితే డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించాలని అన్నారు. తరచూ పట్టుబడితే కఠినంగా శిక్షించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించేందుకు అవసరమైతే చట్టాన్ని రూపొందించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## సింగరేణి విస్తరణకు ప్రజా ప్రభుత్వం పూర్తి మద్దతు

మొదటి పేజీ తరువాయి...

కొత్తగూడెంలోని సింగరేణికి కార్యాలయంలో సింగరేణి, జెన్ కో ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. తెలంగాణకు సింగరేణి ఆత్మ వంటిది. 130 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం మద్దతుగా ఉంటుందని ఆయన అన్నారు. గతంలో ఉత్పత్తి రంగంలో సింగరేణిది ఏకఛత్రాధిపత్యం ఉండేదన్నారు. ఏ ధర నిర్ణయిస్తే, ఆ ధరకే వినియోగదారులు బొగ్గును కొనుగోలు చేసేవారని అన్నారు. నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని చెప్పారు. ప్రైవేటీకరణ విపరీతంగా పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల బహిరంగ వేలం విధానాన్ని తీసుకురావడంతో అనేక ప్రైవేట్ సంస్థలు రంగంలోకి వచ్చాయని చెప్పారు. దీనితో ప్రభుత్వరంవ సంస్థలు ప్రైవేట్ వారితో పోటీపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రైవేట్ సంస్థలతో నాణ్యత, నిర్వహణా వ్యయాన్ని తగ్గించుకోవడం, ఉత్తమ సేవల్లో పోటీపడి సింగరేణి స్థానాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. సింగరేణి ఉత్పత్తి చేసే బొగ్గు నాణ్యత విషయంలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని అన్నారు. తవ్వకాల సమయంలో బొగ్గులో మట్టి, రాళ్లు కలవకుండా కఠినంగా పర్యవేక్షించాలని అధికారులకు ఆయన సూచనలు చేశారు. బొగ్గు శుద్ధీకరణకు సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. వేర్వేరు గ్రేడ్ల బొగ్గును సరైన నిష్పత్తిలో బ్లెండింగ్ చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ముందుచూపు, సుదీర్ఘ ప్రణాళికలు లేకపోవడం వల్ల సింగరేణి.. వేలంలో పాల్గొని నూతన బొగ్గు బ్లాకులను పొందకలేక పోయిందని అన్నారు. భద్రాద్రి, యాదాద్రి వంటి థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంలో సరైన ప్రణాళికలు రూపొందించలేదని అన్నారు. వాటికి అవసరమయ్యే బొగ్గు బ్లాకులను కేటాయించుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ఒడిశాలోని నైనీ బ్లాక్, తాడిచర్ల-2 ప్రాజెక్టులపై ఉన్న భూసేకరణ, అటవీ అనుమతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వేగవంతం చేసి పరిష్కరించిందని అన్నారు. సింగరేణి అనేది కేవలం ఒక వ్యాపార సంస్థ మాత్రమే కాదు, వేలాది మంది కార్మిక కుటుంబాల జీవితమని అన్నారు. సంస్థ లాభాల్లో ఉంటేనే కార్మికుల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని అన్నారు.

ప్రతి గని, మైన్ స్థాయిలో మేనేజ్‌మెంట్, కార్మిక సంఘాలు ప్రతి కార్మికుడితో ఓపెన్ చర్చలు ప్రారంభించాలని అన్నారు. సంస్థ మనుగడకు తీసుకోవాల్సిన చర్యలపై వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి అందరినీ భాగస్వాములను చేస్తూ ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. రాబోయే 15 - 20 ఏళ్లలో ఇంధన రంగం విపరీతంగా మారబోతోందన్నారు. సోలార్, పంప్డ్ స్టోరేజ్, విండ్, హైడ్రోజన్, రేర్ ఎర్త్ ఆధారిత బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఇవి పెరిగితే థర్మల్ విద్యుత్, బొగ్గు వినియోగం తగ్గే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో సింగరేణి కేవలం బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయాల వైపు చూడాలని అధికారుల కు సూచనలు చేశారు. సెమీకండక్టర్స్, చిప్స్, ఈవీ బ్యాటరీల తయారీకి అవసరమైన లిథియం, కోబాల్ట్ వంటి అరుదైన ఖనిజాల మైనింగ్ రంగానికి సింగరేణి విస్తరించాల న్నారు. ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా వంటి దేశాల్లో క్రూషియల్ మినరల్స్ వేలంలో సింగరేణి పాల్గొనాలని చెప్పారు. సింగరేణి వద్ద దశాబ్దాల అనుభవం కలిగిన నిపుణులైన ఇంజనీర్లు, మైనింగ్ కార్మికులు ఉన్నారని అన్నారు. ఈ అపారమైన మానవ వనరులను అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టులకు ఉపయోగించాలన్నారు. ఇకపై బోర్డు సమావేశాలు కేవలం రొటీన్ పరిపాలనా అంశాలకే పరిమితం కాకుండా, సంస్థ విస్తరణ, రాబోయే 10 ఏళ్ల రోడ్‌మాప్‌పై సుదీర్ఘంగా చర్చించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి సూచనలు చేశారు. కార్పొరేట్ సంస్థల మాదిరిగా టైమ్ లైన్ క్యాలెండర్ పెట్టుకుని లక్ష్యాలను పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

## పేపర్ లీక్ చేస్తే.. పదేళ్ల జైలు శిక్ష..

మొదటి పేజీ తరువాయి...

పేపర్ లీక్ చేస్తే పదేళ్లు జైలుశిక్ష, 10 కోట్ల జరిమానా విధించనున్నారు. కాక్‌రోచ్ జనతా పార్టీ చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయని నడ్డా తెలిపారు. చర్చల్లో ఆందోళనకారులు ఇచ్చిన సూచనలు తీసుకున్నామని పేర్కొన్నారు. కేంద్రం ముందు మూడు డిమాండ్లు ఉంచారని వివరించారు. నేటి మధ్యాహ్నం తర్వాత మరోసారి చర్చలు ఉంటాయని వెల్లడించారు. నేటి చర్చల తర్వాత తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. నీట్ సహా విద్యావ్యవస్థలో కీలక అంశాలపై సీజేపీతో చర్చించినట్లు నడ్డా వెల్లడించారు. 'కాక్‌రోచ్ జనతా పార్టీ' ప్రతినిధులతో సమావేశమైన అనంతరం కేంద్ర మంత్రి జె.పి. నడ్డా ఇలా అన్నారు: "ఈ సమావేశం దాదాపు 2 గంటల పాటు జరిగింది. పరీక్షలకు సంబంధించి వారికి 3 ప్రధాన డిమాండ్లు, 5 సంస్కరణ ప్రతిపాదనలు ఉన్నాయి. శనివారం మధ్యాహ్నం వారిని మళ్లీ కలుస్తామని, ప్రభుత్వ స్థాయిలో జరిగిన చర్చల వివరాలను వారికి తెలియజేస్తామని మేము వారికి చెప్పాము." అని మీడియాతో తెలిపారు.

## మోడీ.. జాగ్రత్తగా ఉండు..

మొదటి పేజీ తరువాయి...

చేపట్టాలని నిరసన చేపట్టమని కేటీఆర్ పేర్కొన్నారు. నిరసనలను మీడియా చూపకపోయిన.. జెన్ జీ సోషల్ మీడియా దేశం మొత్తాన్ని కదిలించిందని స్పష్టం చేశారు. ఢిల్లీలో పార్టీలకు అతీతంగా నిరసనలు కొనసాగున్నాయని కేటీఆర్ సూచించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత కదం తొక్కుతున్నారని తెలిపారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద యువత గళం విప్పుతున్నారని చెప్పారు. యువత పోరాటానికి అండగా ఉండేందుకే నిరసన కార్యక్రమం చేపట్టామని కేటీఆర్ ప్రకటించారు. ఢిల్లీ మెడలు వచ్చి బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ సాధించిన విషయాన్ని ప్రస్తావించారు. రాజకీయ అజెండాలతో యువత పోరాటాన్ని మలినం చేయవద్దని పిలుపునిచ్చారు. ఢిల్లీలో విద్యార్థులపై దాడులు చూస్తే బాధేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. 'నరేంద్ర మోదీ యాది పెట్టుకో.. జెన్ జీ యువతకు మీ మోసాలు అర్ధమైనయ్! వాళ్ళు పొట్టు పొట్టు ఆకలితో ఉన్నరు.. నిన్నూ.. నీ బీజేపీని తొక్కుతరు' అని కేటీఆర్ ప్రధాని మోదీని హెచ్చరించారు.

## ఢిల్లీ ఆందోళనల్లో అరాచక శక్తులు

మొదటి పేజీ తరువాయి...

విద్యార్థుల చేతుల్లో రాళ్లు, కర్రలు, ఆయుధాలు ఎక్కడి నుంచి వచ్చాయని బండి సంజయ్ ప్రశ్నించారు. విద్యార్థులైతే రాళ్లు, కర్రలు, ఆయుధాలు పట్టుకోరని ఆయన వివరించారు. నీట్ పై పార్లమెంట్ లో చర్చకు ప్రభుత్వం అంగీకరించిందని బండి సంజయ్ తెలిపారు. మోదీని దించాలి.. రాహుల్ ను ప్రధాని చేయాలనే కాంగ్రెస్ ఆలోచనని బండి సంజయ్ సూచించారు. యూపీఏ హయాంలో 78 సార్లు పేపర్ లీక్ అయింది.. ఆరోజు ప్రధాని మన్మోహన్ సింగ్ రాజీనామా చేయలేదని ఆరోపించారు. రాజస్థాన్ లో కాంగ్రెస్ హయాంలో 28 సార్లు పరీక్ష పెడితే 18 సార్లు లీక్ అయిందన్నారు. ఢిల్లీలో ఆందోళన జరిగిన తర్వాత రోజు పాకిస్థాన్ కు చెందిన 40 సోషల్ మీడియా ఖాతాలను పోలీసులు నిలిపి వేశారని కేంద్రమంత్రి వెల్లడించారు.

## విదేశాల్లోని భారతీయుల రక్షణకు కేంద్రం ఎలాంటి చర్యలు చేపడుతోంది..?

మొదటి పేజీ తరువాయి...

రాయబార కార్యాలయాలు అందించిన సహాయం ఎంత? సంఘర్షణ ప్రాంతాల నుంచి భారతీయులను సకాలంలో తరలించేందుకు తీసుకున్న దౌత్యపరమైన, అత్యవసర చర్యలు ఏమిటి? అనే ప్రశ్నలకు కేంద్రం సభలో వివరాలు వెల్లడించింది. కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

భారత రాయభార కార్యాలయాల ద్వారా సత్వర చర్యలు...విదేశాల్లో భారతీయ పౌరులు, విద్యార్థులు లేదా కార్మికులపై దాడులు, వేధింపులు, అక్రమ నిర్బంధం వంటి ఘటనలు ఎదురైనప్పుడు ఆయా దేశాల భారతీయ రాయబార కార్యాలయాలు వెంటనే స్పందిస్తున్నాయని కేంద్రం తెలిపింది. సంబంధిత దేశాల అధికారులతో మాట్లాడి బాధితులకు తగిన సహాయం అందించడంతో పాటు, దర్యాప్తు వేగవంతం చేసి దోషులకు చట్టపరమైన శిక్షపడేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఈ సమస్యలను దౌత్యపరమైన చర్చలు మరియు అధికారిక వేదికల ద్వారా ఆయా దేశాల ప్రభుత్వాల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

విదేశాల్లో అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు.. తక్షణమే స్పందించేందుకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'ర్యాపిడ్ రెస్పాన్స్ సెల్' పనిచేస్తోందని, ఇది అన్ని రక్షణ విభాగాలు, సేవలు మరియు మంత్రిత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటుందని తెలిపింది. డిజిటల్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సొల్యూషన్ ను కూడా సిద్ధం చేసినట్లు వెల్లడించింది.

గత రెండేళ్లలో చేపట్టిన ఆపరేషన్ల వివరాలు 2024 లో హైటిలో 'ఆపరేషన్ ఇంద్రవతి' ద్వారా 17 మందిని, కువైట్‌లో ప్రత్యేక విమానం ద్వారా 45 మంది మృతదేహాలను తరలించారు. అలాగే 2024-25 లో సిరియా నుండి 86 మందిని, 2022-25 మధ్య కాలంలో ఇరాక్ నుండి 135 మందిని రక్షించారు. 2025లో ఇరాన్‌లో 3,597 మందిని, అలాగే ఇజ్రాయెల్‌లో 818 మందిని సురక్షితంగా రప్పించారు. 2025లో శ్రీలంకలో చేపట్టిన హెచ్ఏడీఆర్ 'ఆపరేషన్ సాగర్ బంధు' ద్వారా ప్రత్యేక ఐఏఎఫ్ విమానాలు మరియు వాణిజ్య విమానాల ద్వారా మొత్తం 2,500 మంది భారతీయులు క్షేమంగా చేరుకున్నారు. 2025-26లో మయన్మార్-థాయ్‌లాండ్ సరిహద్దు ప్రాంతాల్లోని సైబర్ నేర కేంద్రాల నుంచి 1,741 మంది భారతీయ పౌరులను రప్పించారు. తాజా పరిణామాల నేపథ్యంలో 2026లో పశ్చిమాసియా సంక్షోభం సమయంలో ఇరాన్ నుండి ఆర్మేనియా మీదుగా సరిహద్దు దాటి వచ్చి అందుబాటులో 2,557 మంది భారతీయులు స్వదేశానికి చేరుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఆయా వివరాలను సభ ముందుంచింది.

**తెలంగాణలో 17 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పూర్తి**

దేశవ్యాప్తంగా, రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల అభివృద్ధిపై లోక్‌సభలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం వివరాలు అందజేసింది. తెలంగాణలో ఇప్పటివరకు మొత్తం 40 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఆమోదం పొందగా, వాటిలో 17 యూనిట్లు పూర్తై విజయవంతంగా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో ఈ ప్రాజెక్టుల నిమిత్తం రూ. 7,623 లక్షలు మంజూరు కాగా, రూ. 6,053 లక్షలు వినియోగించబడ్డాయి. అలాగే వివిధ కేంద్ర పథకాల కింద మరో 13 యూనిట్లు మంజూరు కాగా అవి ప్రస్తుతం వివిధ దశల్లో పురోగతిలో ఉన్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## విద్యా వ్యవస్థను నాశనం చేసిన వ్యక్తి.. ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ముందు కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్లలో ఎలాంటి తప్పు లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. విద్యార్థులపై తక్షణం దాడులు ఆపివేయాలని కేంద్రప్రభుత్వాన్ని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను వెంటనే పదవి నుంచి తొలగించాలని కేంద్రానికి సూచించారు. విద్యావ్యవస్థను నాశనం చేసిన వ్యక్తి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ కష్టార్జితంతో వారికి చదువుకునే అవకాశాలను కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అబద్ధాలు చెప్పడం మానేయాలి, ఇది దేశ భవిష్యత్తుపై దాడి చేసిందని ఆరోపించారు. యువత కేవలం మూడు డిమాండ్లు మాత్రమే చేస్తున్నారు. మొదటిది, ఈ పరిస్థితికి, ప్రశ్నపత్రాల లీకేజీకి, శాంతియుత నిరసన చేపట్టేలా వారిని ప్రేరేపించిన పరిస్థితులకు బాధ్యులైన విద్యాశాఖ మంత్రిని తొలగించాలి. రెండవది, ఈ యువతపై పెల్లెట్ గన్‌లతో కాల్పులు జరిపిన, లాఠీఛార్జ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. మూడవది, ఈ వ్యవస్థకు అధిపతిగా ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, దీనివల్ల ఇబ్బందులు పడిన వేలాది మంది యువతకు క్షమాపణ చెప్పాన్నారు. యువత చాలా మంది తీవ్రమైన శారీరక గాయాలకు గురయ్యారు. పెల్లెట్ గన్‌లను ఉపయోగించలేదని ప్రభుత్వం పేర్కొంది. పెల్లెట్ గన్ వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుంది. ఈ వ్యక్తి కంటికి గాయమై, ఒక కంటి చూపును కోల్పోయాడు. ఈ యువతే భారతదేశ భవిష్యత్తు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్నప్పటికీ, వేలాది మంది యువకులు పెల్లెట్ గన్ దాడులకు, లాఠీచార్జికి, ఇతర దాడులకు గురయ్యారు. వారు ఎందుకు నిరసన తెలిపారు? ఎందుకంటే వారి పరీక్షా పత్రం లీక్ అయ్యింది. పోలీస్ నియామక పరీక్ష కోసం వారు ఏళ్ల తరబడి కష్టపడి సిద్ధమయ్యారు, కానీ చివరికి ఒక రోజు ఆ పరీక్షా పత్రం లీక్ అయిందని వారికి తెలిసింది. 60--70 లక్షల రూపాయలు ఉన్నవారు.. ప్రశ్నపత్రాన్ని కొనుగోలు చేయగలిగారు, మిగిలిన వారు మాత్రం నష్టపోయారు. లక్షలాది మంది యువకులకు ఇదే పరిస్థితి ఎదురైంది." అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.



### కాళేశ్వరం బ్యారేజీల భవిష్యత్ నిర్వహణపై

# కేంద్రానికి వెంటనే లేఖ రాయాలి

మొదటి పేజీ తరువాయి...

భవిష్యత్తులో నీటి నిల్వ, పంపింగ్ కార్యకలాపాలు ప్రారంభించాలా వద్దా అన్న అంశంపై కేవలం రాజకీయ ఒత్తిళ్లు లేదా పైకి కనిపించే పరిస్థితుల ఆధారంగా కాకుండా, అర్హత కలిగిన సాంకేతిక సంస్థల లిఖితపూర్వక సిఫారసుల ఆధారంగానే నిర్ణయం తీసుకుంటామని మంత్రి తేల్చిచెప్పారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖకు పంపే లేఖలో ఎన్‌డీఎస్ఏ నివేదికలోని కీలక సిఫారసులు, గత సాంకేతిక పరిశీలనల వివరాలు, కేంద్ర జల సంఘం నివేదికలు, గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ పరీక్షల ఫలితాలు, రాఫ్ట్ ఫౌండేషన్ కింద గుర్తించిన ఖాళీల వివరాలు, ఫోటోలు, ఇతర ఇంజినీరింగ్ ఆధారాలు అన్నింటినీ జతచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. "బ్యారేజీలను ఎందుకు నీటి నిల్వకు, పంపింగ్‌కు వినియోగించడం లేదన్న విషయాన్ని పూర్తి సాంకేతిక ఆధారాలతో కేంద్రానికి వివరించి, సమర్థ సాంకేతిక సంస్థల నుంచి అధికారిక అభిప్రాయం కోరాలి. ప్రభుత్వ నిర్ణయం మొత్తం అధికారిక రికార్డులో ఉండాలి," అని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖలోని ఉన్నతాధికారులకు వెంటనే అందేలా రాష్ట్ర ప్రభుత్వ రెసిడెంట్ కమిషనర్ ద్వారా లేఖను స్వయంగా అందజేయాలని కూడా మంత్రి ఆదేశించారు. సమీక్ష సందర్భంగా అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఇటీవల కేంద్ర జల్ శక్తి మంత్రి చేసిన ప్రకటనలు, మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన లేఖలు సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వాలే బ్యారేజీల నిర్వహణపై నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నప్పటికీ, ఎన్‌డీఎస్ఏ నివేదికలో స్పష్టంగా సూచించిన "ఫ్రీ-ఫ్లో విధానంలో కొనసాగించాలి" అనే అంశంపై ప్రత్యేకంగా ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వలేదని వివరించారు. మంత్రి మాట్లాడుతూ, కాళేశ్వరం బ్యారేజీలపై జరుగుతున్న ప్రతి శాస్త్రీయ పరిశీలన, ప్రతి సాంకేతిక పరీక్ష కేంద్ర ప్రభుత్వం, ఎన్‌డీఎస్ఏ సూచనల ప్రకారమే నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల భద్రత, నిర్మాణాల స్థిరత్వం, శాస్త్రీయ ప్రమాణాల విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు.

**అన్నారం బ్యారేజీ రాఫ్ట్ ఫౌండేషన్‌లోనూ సాంకేతిక సమస్యల సంకేతాలు**

బ్యారేజీల పునరుద్ధరణ పనులపై జరిగిన సమీక్షలో అధికారులు మంత్రి దృష్టికి కీలక అంశాలను తీసుకువచ్చారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ తాజా జీపీఆర్ పరీక్షలు, ఇతర సాంకేతిక సమాచారం విశ్లేషణను తుది దశకు తీసుకెళ్లిందని తెలిపారు. అలాగే అన్నారం బ్యారేజీ రాఫ్ట్ ఫౌండేషన్ కింద కూడా ఖాళీలు ఉన్నట్లు సూచించే సాంకేతిక ఆధారాలు లభించాయని, ప్రస్తుత పరిస్థితుల్లో అక్కడ కూడా నీటిని నిల్వ చేయడం సురక్షితం కాదని అధికారులు వివరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న అధ్యయనాల ఆధారంగా మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ కాన్సెప్ట్ డిజైన్ ఈ ఆగస్టు నెలాఖరులోగా సిద్ధమవుతుందని, మధ్య సెప్టెంబర్ నాటికి ప్రాథమిక వ్యయ అంచనాలు కూడా సిద్ధం కానున్నాయని అధికారులు తెలిపారు.

అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన అదనపు సాంకేతిక విశ్లేషణలు మరో రెండు వారాల్లో పూర్తవుతాయని వెల్లడించారు. అనంతరం వాటిని టెక్నికల్ ఓవర్‌సైట్ కమిటీ ముందు ఉంచాలని మంత్రి ఆదేశించారు.

కనిపించే నీరు ఒక్కటే ప్రమాణం కాదు - పంపింగ్‌కు శాస్త్రీయ పరిస్థితులు తప్పనిసరి ప్రస్తుత వర్షాకాలంలో పంపింగ్ కార్యకలాపాలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. కేవలం దిగువకు నీరు ప్రవహిస్తున్నందుకే పంపింగ్ సాధ్యమవుతుందని భావించడం సరికాదని అధికారులు స్పష్టం చేశారు.

పంపింగ్‌కు అవసరమైన అప్‌స్ట్రీమ్ నీటి మట్టం ప్రస్తుతం కొనసాగించే పరిస్థితి లేదని, తాత్కాలిక ఏర్పాట్లతో పంపింగ్‌కు ప్రయత్నించడం వల్ల ఫలితం లేకపోవడమే కాకుండా బ్యారేజీల కింద ఉన్న నిర్మాణ సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, "కాళేశ్వరం బ్యారేజీల విషయంలో ఒక్క అడుగు కూడా రాజకీయ ఒత్తిళ్లతో వేయం. ప్రతి నిర్ణయం శాస్త్రీయ ఆధారాలు, ఇంజినీరింగ్ ప్రమాణాలు, నిపుణుల సిఫారసుల మీదే ఆధారపడి ఉంటుంది. ప్రజల భద్రతే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యం" అని స్పష్టం చేశారు.

**పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై సమీక్ష**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పురోగతిపైనా మంత్రి సమీక్ష నిర్వహించారు. నీటి కేటాయింపులు, ట్రిబ్యునల్‌లో పెండింగ్‌లో ఉన్న అంశాలు ఇంకా పరిష్కారం కాకపోవడంతో ప్రస్తుతం డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ప్రాసెసింగ్ ముందుకు సాగడం లేదని అధికారులు వివరించారు.

# ఖమ్మం జిల్లా త్రాగునీటి అవసరాలకు గోదావరి జలాలు

**- రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**- ఏన్కూరు కెనాల్ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఎం**

ఖమ్మం, జూలై - 24( ప్రజా కలం న్యూస్ )

రాష్ట్రంలో నెలకొన్న 'ఎల్ నినో' తీవ్ర వాతావరణ పరిస్థితుల వల్ల ఖమ్మం జిల్లా ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కొకుండా ప్రజా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. భద్రాచలం వద్ద సీతారామ ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను తాగునీటి అవసరాల కోసం ఖమ్మం జిల్లాకు అందిస్తోందని ఆయన అన్నారు. రెండు రోజులుగా నీటిని తరలిస్తున్న గోదావరి జలాలను డిప్యూటీ సీఎం భట్టి శుక్రవారం సాయంత్రం ఏన్కూర్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ రెడ్డిగూడెం వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఎల్ నినో ప్రభావం ఎంత ఉన్నప్పటికీ, జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి దిశా నిర్దేశం దిశానిర్దేశం చేశారు. ఏన్కూర్ రెగ్యులేటర్ వద్ద నాగార్జునసాగర్ కాలువలోకి సీతారామ ఎత్తిపోతల పథకం నీటి పంపిణీ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. సీతారామ ప్రాజెక్టు నుంచి సుమారు 1,500 క్యూసెక్కుల గోదావరి నీటిని ఏన్కూర్ రెగ్యులేటర్ వద్దకు తీసుకువచ్చి, అక్కడి నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా పలు చెరువులకు, ప్రాజెక్టులకు నీటిని తరలింపు జరుగుతోంది. ఏన్కూర్ రెగ్యులేటర్ నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా దిగువ వైపునకు 1,000 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. ఈ నీరు సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న లంకా సాగర్ ప్రాజెక్టు వరకు వెళుతుంది.



రెగ్యులేటర్ నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా పైభాగంలో ఉన్న ప్రాంతాలకు 500 క్యూసెక్కుల నీటిని మళ్లిస్తున్నారు. ఇందులో 250 క్యూసెక్కుల నీటిని వైరా రిజర్వాయర్‌కు మళ్లించడం జరుగుతోంది. మిగిలిన 250 క్యూసెక్కుల నీటిని పరిధిలోని చెరువులకు విడుదల చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**రైతులకు సకాలంలో సాగునీరు అందేలా చూడాలి..**

**రెడ్డిగూడెంలో ఎన్ఎస్పి కాలువను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క..**

సాగర్ కాలువ పనులను త్వరతగతిన పూర్తి చేసి రైతులకు సకాలంలో సాగునీరు అందేలా చూడాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో ఎన్ఎస్పి కాలవ వద్ద జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు ఆదేశాలు చేశారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతుల పంటలకు సాగునీరు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# భూ భారతి రీ-సర్వే ద్వారా భూముల హక్కులకు శాశ్వత భద్రత

## రైతులు పూర్తి సహకారం అందించాలి - సంగెం గ్రామంలో భూ భారతి రీ-సర్వే అవగాహన సదస్సు : జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 24 (ప్రజాకలం) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి రీ-సర్వే కార్యక్రమం శుక్రవారం కోరుట్ల మండలం సంగెం గ్రామంలోని సంగమేశ్వర ఫంక్షన్ హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రీ-సర్వే ద్వారా గ్రామంలోని అన్ని భూములను శాస్త్రీయ పద్ధతిలో కొలిచి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త మ్యాపులను రూపొందించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు చురుకుగా పాల్గొని సర్వే బృందానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భూ భారతి రీ-సర్వేలో భాగంగా ముందుగా గ్రామ సరిహద్దు ను శాశ్వతంగా నిర్ధారిస్తారు. అనంతరం గ్రామ కంఠం (ఇళ్ల విస్తీర్ణం ఉన్న ప్రాంతం) లోని ప్రతి ఇంటిని ఆధునిక సర్వే పరికరాల ద్వారా మళ్లీ కొలిచి పాయింట్లు నమోదు చేసి, గ్రామంలోని ఇళ్ల సరిహద్దులను ఖరారు చేస్తారు. అనంతరం దశలో ప్రభుత్వ భూముల సరిహద్దులను గుర్తించి సర్వే నిర్వహిస్తారు. ఇందులో ప్రభుత్వానికి చెందిన చెరువులు, కాలువలు, రహదారులు, ప్రభుత్వ స్థలాలు, పోరంబోకు భూములు మరియు ఇతర ప్రభుత్వ ఆస్తులన్నింటినీ ఖచ్చితంగా మ్యాపింగ్ చేసి నమోదు చేస్తారు. గ్రామ సరిహద్దు, గ్రామ కంఠం, ప్రభుత్వ భూముల సర్వే పూర్తయిన తర్వాత పట్టా భూముల రీ-సర్వే ప్రారంభమవుతుంది. ఇందుకోసం ప్రతి రైతుకు భూ భారతి చట్టం ప్రకారం 9(1) నోటీసు జారీ చేసి ముందస్తు సమాచారం అందజేస్తారు. నోటీసులో పేర్కొన్న తేదీ, సమయానికి రైతులు తప్పనిసరిగా తమ భూమి వద్ద హాజరుకావాలని సూచించారు. సర్వే సమయంలో రైతు ప్రస్తుతం అనుభవిస్తున్న (ఎంజాయ్మెంట్‌లో ఉన్న) భూమి ఆకృతి, హద్దులు, మూలల పాయింట్లు, భూమి యొక్క వాస్తవ స్థితిని ఆధునిక సర్వే పరికరాల సహాయంతో నమోదు చేసి, ఖచ్చితమైన కో-ఆర్డినేట్లతో కొత్త డిజిటల్ మ్యాపులు రూపొందిస్తారని వెల్లడించారు. రైతులు గ్రామ సరిహద్దు నిర్ణయించే సమయంలో, తమ భూముల సర్వే నిర్వహించే సమయంలో తప్పనిసరిగా అక్కడే ఉండి, తమ భూమి హద్దులను స్పష్టంగా చూపించి సర్వే బృందానికి పూర్తి సహకారం అందించాలని అధికారులు కోరారు. ప్రజల సహకారంతోనే భూ భారతి రీ-సర్వే కార్యక్రమం పారదర్శకంగా, వేగవంతంగా పూర్తవుతుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు గ్రామ ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై భూ భారతి రీ-సర్వేపై పూర్తి అవగాహన పొందాలని విజ్ఞప్తి చేశారు. భూములపై భవిష్యత్తులో తలెత్తే వివాదాలను నివారించి, ప్రతి భూయజమానికి స్పష్టమైన హక్కులు కల్పించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. సంగెం గ్రామంలో పంచాయతీ భవనం, వివో భవనం, డ్రైనేజీ ల నిర్మాణం కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న వివో భవనాన్ని పరిశీలించి పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపిడివో, రెవెన్యూ అధికారులు, సర్వేయర్ కుమారస్వామి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈగా

# బాధ్యతలు స్వీకరించిన జి.ఏ. అన్వర్

## అన్వర్ ను సన్మానించిన నాయకులు



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 24 (ప్రజాకలం)

మెట్‌పల్లి సబ్‌డివిజన్ పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డిప్యూటీ ఈఈ)గా బాధ్యతలు చేపట్టిన జి.ఏ. అన్వర్ను బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతల్లో విజయవంతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, గడ్డం రాజురెడ్డి, వేముల రవి, గూటి దేవయ్య, మాజీ సర్పంచ్ ఫకీర్ (కొండాపూర్), కాంట్రాక్టర్లు ఎర్ర భూమయ్య, కొప్పెల రవీందర్ పాల్గొన్నారు.

# ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 24 (ప్రజాకలం) పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి భవన నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని, నాణ్యతను పరిశీలించి, పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ తనిఖీలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్ నూనుగొండ నరేశ్, గుడికందుల అజయ్, కాజా అజీమ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, డీఈ నాగేశ్వర్ రావు, సంబంధిత కాంట్రాక్టర్, నాయకుడు గజం రవి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హాస్టల్‌లో తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 24 (ప్రజాకలం)

పట్టణంలో సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ను శుక్రవారంనాడు జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, ప్రజాప్రతినిధులతో కలిసి సందర్శించారు. పట్టణంలోని అరపేటలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల హాస్టల్‌ను వారు ఆకస్మికంగా తనిఖీ చేసి, హాస్టల్‌లో విద్యార్థినులకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించి, దాని నాణ్యతపై ఆరా తీశారు. అనంతరం హాస్టల్‌లోని వసతులు, విద్యాబోధన, అందుతున్న సౌకర్యాల గురించి విద్యార్థినులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ రాజగౌడ్, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్, మున్సిపల్ కౌన్సిలర్లు నూనుగొండ నరేశ్, గుడికందుల అజయ్, ఖాజా అజీమ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, నాయకుడు గజం రవి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

## - కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



జగిత్యాల: మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని జగిత్యాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ ఆదేశాల మేరకు జగిత్యాలలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో పట్టణ బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేటీఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజల ఆశయాల సాధనలో కేటీఆర్ నాయకత్వం మరింత బలోపేతం కావాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వాల్మీకి ఆవాసంలో భోజన ఖర్చులు, పండ్లు, స్వీట్ల పంపిణీ**

జగిత్యాల: భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణంలోని వాల్మీకి ఆవాసం సేవా భారతి లో పట్టణ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎల్. రమణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కేటీఆర్ పిలుపు మేరకు ఆడంబరాలకు దూరంగా ఉంటూ, కేక్ కటింగ్ వంటి వేడుకలు నిర్వహించకుండా సేవా కార్యక్రమాలతో జన్మదినాన్ని జరుపుకున్నారు. ఇందులో భాగంగా వాల్మీకి ఆవాసంలోని నిరుపేద విద్యార్థులకు ఒక రోజు భోజన నిర్వహణ ఖర్చులను అందజేసి, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేటీఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. తెలంగాణలో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ కౌన్సిలర్లు కోరుకంటి రాము, తోట హరీశ్, అల్లాల ఆనంద్ రావు, వొళ్ళేం మల్లేశం, వనమాల నిరంజన్, కొండ్ర గంగారాం, పొట్టవత్తిని చక్రపాణి, నవ్వోత్ రవీందర్, అజ్ఞర్ ఖాన్, పెండెం గంగాధర్, గాజుల శ్రీనివాస్, నక్క గంగాధర్, వావిలాల నాగరాజు, వాల్మీకి ఆవాసం నిర్వాహకులు పాల్గొన్నారు.

**"గిఫ్ట్ ఏ స్మైల్" వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకుల పంపిణీ**

జగిత్యాల ప్రతినిధి జూలై 24 (ప్రజాకలం)

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా జగిత్యాల పట్టణంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కేటీఆర్ పిలుపు మేరకు ఆర్భాటాలకు దూరంగా సేవా దృక్పథంతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ ఎల్. రమణ తనయుడు, యువనేత ఎల్. కార్తికేయ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని శ్రీ శివగాయత్రీ అనాథ వృద్ధాశ్రమానికి సుమారు రూ. 10 వేల విలువైన నిత్యావసర సరుకులు అందజేశారు. వృద్ధాశ్రమానికి ఒక క్వింటాల్ బియ్యం, 10 కిలోల కందిపప్పు, 15 లీటర్ల వంటనూనె అందించారు. హైదరాబాద్‌లో ఉన్న ఎల్. కార్తికేయ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా వెంటనే స్పందించి 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా ఈ సహాయాన్ని అందించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేటీఆర్‌కు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడే వరకు కార్యకర్తలు కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు. వృద్ధాశ్రమ కమిటీ సభ్యులు ఎల్. కార్తికేయకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని కోరారు.

# సర్ ప్రక్రియలో 19వ వార్డు బీఆర్ఎస్ ఇంచార్జి ఆకుల ప్రవీణ్



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 24 (ప్రజాకలం)

పట్టణంలోని 19వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, న్యాయవాది ఆకుల ప్రవీణ్ శుక్రవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఫారాన్ని నింపి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకుల ప్రవీణ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా అత్యంత కీలకమైందని, ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటికి వచ్చే బూత్ లెవల్ అధికారులకు అవసరమైన పత్రాలు, వివరాలు అందించి సర్ ఎన్యూమరేషన్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని కోరారు. అలాగే ఓటరు జాబితాలో పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాలను ఒకసారి పరిశీలించి, ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సవరించుకోవాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కుకు దూరం కాకుండా ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు భాగస్వాములు కావాలని ఆకుల ప్రవీణ్ పిలుపునిచ్చారు.

# లాఠీచార్జితో నీట్ విద్యార్థుల ఉద్యమాన్ని ఆపలేరు

## - బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్

## - నీట్ విద్యార్థుల పోరాటానికి బీఎస్పీ సంపూర్ణ మద్దతు




పెద్దపల్లి,జూలై 24:(ప్రజాకాలం జిల్లా ప్రతినిధి)

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం లాఠీచార్జి చేయడం అత్యంత దుర్మార్గమని,ఇలాంటి చర్యలతో ఉద్యమాలను ఆపలేరని బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్ తీవ్రంగా హెచ్చరించారు. నీట్ అభ్యర్థుల పోరాటానికి బహుజన్ సమాజ్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట బీఎస్పీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరికిల్ల మల్లేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువత,విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దేశాన్ని విద్యాపరంగా అంధకారంలోకి నెట్టేస్తున్న చేతకాని బీజేపీ ప్రభుత్వం,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే తమ పదవులకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులపై పోలీసులతో లాఠీచార్జీ చేయించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దేశవ్యాప్త పోరాటానికి,నీట్ విద్యార్థుల డిమాండ్లకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు,మాజీ ముఖ్యమంత్రి,ఎంపీ కుమారి మాయావతి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జ్ క్యాదసి రవిందర్,జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్,కోశాధికారి పులిపాక బొందాలు, జిల్లా కార్యదర్శి నక్క తిరుపతి,పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బోంకూరి దుర్గయ్య,మంథని ఇంచార్జ్ జనగామ రవి కుమార్,రామగుండం ఇంచార్జ్ జింక ఉదయ్,అధ్యక్షులు జనగామ లింగయ్య,జిల్లా మహిళా కన్వీనర్ కాంపెల్లి అనిత,పెద్దపల్లి అసెంబ్లీ ఉపాధ్యక్షులు బోయిని రంజిత్,ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్,కోశాధికారి మల్లారపు రవిందర్,పెద్దపల్లి నియోజకవర్గ మహిళా కన్వీనర్ కల్వల శోభ,పట్టణ అధ్యక్షురాలు రామిళ్ల శారద,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరికీ రెండు జతల నాణ్యమైన యూనిఫాంలు

## - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

## - జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



పెద్దపల్లి,జూలై 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రభుత్వ, రెసిడెన్షియల్,కేజీబీవీ,మోడల్ పాఠశాలల విద్యార్థులందరికీ ఆగస్టు 30 నాటికి రెండు జతల నాణ్యమైన యూనిఫాంలను అందించేలా అధికారులు పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్,సెర్ప్ సీఈవో దివ్య,వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్‌తో కలిసి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల యూనిఫాంల పంపిణీపై సీఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆగస్టు 15 నాటికి ప్రతి విద్యార్థికి ఒక జత,ఆగస్టు 30 నాటికి రెండు జతల యూనిఫాంలు తప్పనిసరిగా అందించాలని స్పష్టం చేశారు. పోర్టల్‌లో నమోదైన మహిళా స్వయం సహాయక సంఘాల టైలర్ల ద్వారా కుట్టు పనులను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలని,వస్త్రాల నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని హెచ్చరించారు. డీఆర్‌డీఏ అధికారులు ప్రతి దశను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు,భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించడంపై సీఎస్ ప్రత్యేకంగా దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో వరి సాగును తగ్గించి, కంది,పెసర,మినుములు,ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 27 నుండి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైతు వేదికల్లో ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలు,అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని,జిల్లా విద్యాశాఖ అధికారి శారద,సంబంధిత శాఖల జిల్లా అధికారులు,తదితరులు,పాల్గొన్నారు.

# సేవాభావంతో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

## - దివ్యాంగుల పునరావాస కేంద్రానికి దాసరి ఉష ఆర్థిక చేయూత




పెద్దపల్లి,జూలై 24:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, ప్రజాసేవతో,సామాజిక బాధ్యతతో జరుపుకోవాలనే సంకల్పంతో ఆమె వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పునరావాస వృత్తి విద్యా కేంద్రం భవన నిర్మాణానికి దాసరి ఉష అందజేసిన ఆర్థిక సహాయాన్ని మీడియా ఇంచార్జ్ అబ్దుల్ మాలిక్,స్ఫూర్తి మానసిక దివ్యాంగుల ఇంచార్జ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ కేటీఆర్ ఆశయాలకు అనుగుణంగానే తమ నాయకురాలు దాసరి ఉష ఈ సేవా కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారాని కొనియాడారు. ఈ నూతన భవన నిర్మాణం ద్వారా ఎంతో మంది మానసిక దివ్యాంగులకు సరైన పునరావాస సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని,వారు సమాజంలో ఆత్మగౌరవంతో బతికేందుకు ఈ కేంద్రం చక్కటి వేదికవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ నాయకురాలు దాసరి ఉష మరియు నియోజకవర్గ ప్రజల పక్షాన కేటీఆర్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాజుల రమేష్, ఎండి అజీమ్,ఎండి ఫరీద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కలం
శనివారం, జూలై 25, 2026

# బీజేపీ గేమ్ లో సీజేపీ

ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ నివాసం వెలుపల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ధర్నా, ఆందోళన సందర్భంగా ఆయన గాయపడటం జాతీయ రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ ఘటన దేశవ్యాప్తంగా మీడియా దృష్టిని ఆకర్షించడమే కాకుండా, అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర స్థాయి వాగ్వాదానికి కారణమైంది. అయితే,పైకి కనిపించే ఈ రాజకీయ నిరసన వెనుక అత్యంత సంక్లిష్టమైన వ్యూహాత్మక రాజకీయ కోణం ఉందనే చర్చ ఇప్పుడు రాజకీయ పరిశీలకుల్లో జోరుగా సాగుతోంది.ప్రస్తుతం దేశంలో తీవ్రరూపం దాల్చుతున్న సిజెపి ఆందోళనలు, కాక్రోచ్‌ల ఉద్యమం వంటి తీవ్రమైన ప్రజా ఆగ్రహ ఉద్వేగాలను పక్కదారి పట్టించడానికి లేదా వాటి ఉధృతిని తగ్గించడానికి ఈ ధర్నా ఒక సేఫ్టీ వాల్వ్‌లా ఉపయోగపడిందనే వాదన ప్రధానంగా వినిపిస్తోంది. ప్రజా సమస్యలపై జరుగుతున్న ఈ ఉగ్ర పోరాటాల తీవ్రతను కప్పిపుచ్చేందుకు, ప్రజల మరియు మీడియా దృష్టిని పూర్తిగా రాహుల్ గాంధీ చేపట్టిన నిరసన వైపు మళ్లించేందుకు ఇదొక చక్కటి వ్యూహంగా అమలు చేశారని భావిస్తున్నారు. తీవ్రమైన ప్రజా వ్యతిరేకతను డైవర్ట్ చేసేందుకు ఇలాంటి నాటకీయ పరిణామాలు దోహదపడతాయని భావిస్తున్నారు. ఈ పరిణామం ద్వారా అధికార పక్షానికి ఒక రకమైన వ్యూహాత్మక ప్రయోజనం చేకూరినట్లు కనిపిస్తోంది. సున్నితమైన ఉద్యమాల నుంచి దృష్టిని వేరే వైపు మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ధర్నా ఒక కంట్రోల్డ్ ఆపోజిషన్ వ్యూహంలో భాగమనే అనుమానాలు బలపడుతున్నాయి. రాహుల్ గాంధీకి తగినంత స్పేస్ ఇవ్వడం ద్వారా అసలు సమస్యల మూలాలను తెరవెనుకకు నెట్టి, కేవలం వ్యక్తిగత లేదా పార్టీ కేంద్రీకృత అంశాలపై చర్చ జరిగేలా చూడటంలో బీజేపీ వ్యూహం సఫలమైందనే చెప్పాలి.రాహుల్ గాంధీకి ఈ స్థాయిలో నిరసన తెలిపేందుకు, మీడియాలో భారీ స్పేస్ ఆక్రమించేందుకు అధికార బీజేపీయే వ్యూహాత్మకంగా అవకాశం కల్పించిందనే అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో ఏదీ యాదృచ్ఛికంగా జరగదనే నానుడికి తగినట్లుగా, కాంగ్రెస్ అగ్రనేతను ఒక పావులా వాడుకుని పెద్ద ఎత్తున ప్రజా దృష్టిని వేరే అంశాల వైపు మళ్లించే ప్రయత్నం జరిగిందన్న భావన వ్యక్తమవుతోంది. రాహుల్ గాంధీ నేతృత్వంలోని ఈ హై-వోల్టేజ్ ఆందోళనను అధికార పక్షం తమకు అనుకూలమైన ఒక వ్యూహాత్మక ఆయుధంగా మలచుకుందనే అభిప్రాయాలు రాజకీయ వర్గాల్లో బలపడుతున్నాయిమీడియా దృష్టిని పూర్తిగా మోదీ నివాస ఆందోళన , రాహుల్ గాంధీ గాయం చుట్టూ కేంద్రీకరించడం ద్వారా, దేశవ్యాప్తంగా ఊపందుకుంటున్న ఇతర ప్రజా ఉద్యమాల వేగం ఆకస్మికంగా నెమ్మదించింది. మీడియాలో ప్రధాన హెడ్‌లైన్స్ అన్నీ రాహుల్ ధర్నా గురించే రావడంతో, కాక్రోచ్‌ల ఉద్యమం, సిజెపి ఆందోళనల తీవ్రత కొంతమేర కిందికి దిగివచ్చింది. ఇది అధికార పార్టీకి వ్యూహాత్మకంగా అతిపెద్ద ఊరటనిచ్చే అంశంగా రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈ మొత్తం వ్యూహంలో కాంగ్రెస్ పార్టీ తాము ఒక పెద్ద పోరాటం చేశామని భావిస్తున్నప్పటికీ, వాస్తవానికి అది అధికార పార్టీ వ్యూహంలో భాగస్వామ్యం కావడమేనని విమర్శకులు ఎత్తిచూపుతున్నారు. బీజేపీ సర్కార్‌ను ఇరుకున పెట్టాలని భావించిన రాహుల్ గాంధీకి స్పేస్ దక్కినప్పటికీ, దానివల్ల అసలు ప్రజా సమస్యల తీవ్రత నీరుగారిపోయింది. ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాల నుంచి దృష్టిని మళ్లించే డెకాయ్ రాజకీయాలకు కాంగ్రెస్ మరోసారి బలయ్యిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని నివాసం వెలుపల రాహుల్ గాంధీ చేసిన ధర్నా , ఆ సందర్భంగా జరిగిన పరిణామాలు కేవలం ఒక సాధారణ నిరసన ప్రదర్శన మాత్రమే కాదని, ఇదొక పెద్ద రాజకీయ మైండ్ గేమ్‌గా స్పష్టమవుతోంది. తీవ్రమైన ప్రజా ఉద్యమాలను నీరుగార్చేందుకు అధికార పక్షం అందించిన సేఫ్టీ వాల్వ్ స్పేస్‌ను కాంగ్రెస్ వాడుకోవడం ద్వారా, తాత్కాలిక రాజకీయ లబ్ధి పొందినట్లు కనిపించినా దీర్ఘకాలికంగా మాత్రం క్షేత్రస్థాయి ఉద్యమాల తీవ్రత దెబ్బతిన్నదనేది ఎక్కువ మంది భావన.

# పథకం ప్రకారమే హత్యాయత్నం

## ఆస్తి వివాదమే అసలు కారణం

**మెట్‌పల్లి కాల్పుల కేసును ఛేదించిన పోలీసులు**

**సుపారీ ఇచ్చి హత్యకు కుట్ర పన్నిన నిందితుల బండారం బట్టబయలు**

**ఉత్తరప్రదేశ్ నుంచి నాటు పిస్టల్ తెప్పించినట్లు దర్యాప్తులో వెల్లడి**

**నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు**

**పిస్టల్, సజీవ కార్ట్రిడ్జీలు, బైక్, మొబైల్ ఫోన్లు స్వాధీనం**




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి 24 (ప్రజాకలం)

జిల్లాలో సంచలనం సృష్టించిన మెట్‌పల్లి కాల్పుల ఘటనను పోలీసులు ఛేదించారు. ఆస్తి వివాదమే హత్యాయత్నానికి ప్రధాన కారణమని దర్యాప్తులో తేలింది. బాధితుడిని హత్య చేసేందుకు సుపారీ ఇచ్చి పక్కా ప్రణాళికతో కుట్ర పన్నినట్లు పోలీసులు వెల్లడించారు.మెట్‌పల్లిలో సంచలనం సృష్టించిన కాల్పుల ఘటన వెనుక ఆస్తి వివాదమే ప్రధాన కారణమని పోలీసులు పేర్కొన్నారు. సొంత అన్న భార్యను హత్య చేసి, గుర్తు తెలియని వ్యక్తుల దాడిగా చిత్రీకరించేందుకు పక్కా ప్రణాళికతో సుపారీ ఇచ్చి కుట్ర పన్నినట్లు దర్యాప్తులో తేలింది.మెట్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ఎ. రాములు కేసు వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డీఎస్పీ పర్యవేక్షణలో సీఐ బి. సురేష్ బాబు, ఎస్ఐ పి. కిరణ్ కుమార్ నేతృత్వంలోని బృందం సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, మొబైల్ విశ్లేషణ, ఆర్థిక లావాదేవీల ఆధారంగా కేసును ఛేదించింది.దర్యాప్తులో పోచమ్మవాడకు చెందిన గోనెల శంకర్, అతని భార్య అనూశ, బంధువు గోపి ముత్తయ్య కలిసి ఆస్తి వివాదం కారణంగా గోనెల లక్ష్మిని హత్య చేయాలని కుట్ర పన్నినట్లు తేలింది. ఇందుకోసం ఉత్తరప్రదేశ్‌కు చెందిన జేసీబీ డ్రైవర్ సచిన్ కుమార్ అలియాస్ సచిన్ వర్మకు డబ్బు, విదేశాలకు పంపిస్తామని ఆశ చూపి హత్యకు ఒప్పించినట్లు పోలీసులు తెలిపారు. సచిన్ వర్మ ఉత్తరప్రదేశ్‌లో రూ.40 వేలతో నాటు పిస్టల్, కార్ట్రిడ్జీలు కొనుగోలు చేసి మెట్‌పల్లికి తీసుకొచ్చాడు. ఈ ఏడాది జూన్ 15 అర్ధరాత్రి గోనెల లక్ష్మి ఇంటి వద్ద కాల్పులు జరపగా, బుల్లెట్ లక్ష్యాన్ని తప్పి ఆమె ఎడమ చెంపకు తగిలింది. అనంతరం ఘటనను గుర్తు తెలియని వ్యక్తుల దాడిగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అయితే శస్త్రచికిత్స సమయంలో బుల్లెట్ బయటపడటంతో కేసు కీలక మలుపు తిరిగింది. సాంకేతిక ఆధారాలతో నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు, ఒక నాటు పిస్టల్, రెండు సజీవ కార్ట్రిడ్జీలు, హోండా పాషన్ ప్రో మోటార్ సైకిల్, ఐఫోన్-11 మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అంతర్రాష్ట్ర స్థాయిలో దర్యాప్తు చేసి కేసును విజయవంతంగా ఛేదించిన మెట్‌పల్లి సీఐ బి. సురేష్ బాబు, ఎస్ఐ పి. కిరణ్ కుమార్‌తో పాటు దర్యాప్తు బృందాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డీఎస్పీ ఎ. రాములు అభినందించారు.

# ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం పెద్దపీట

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి,జూలై 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని, రైతులకు నాణ్యమైన ఆయిల్‌పామ్ మొక్కలను మాత్రమే సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులు,కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు.శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామంలో 128 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని మొక్కలు నాటారు.అనంతరం రైతు శ్రీ గీట్ల పవన్ కుమార్ రెడ్డి 17 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఆయిల్‌పామ్ తోటను పరిశీలించి,సాగు విధానాలు,మొక్కల నాణ్యత,రైతులకు అందుతున్న ప్రోత్సాహకాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.రైతులకు అందుతున్న ప్రోత్సాహకాలు,మొక్కల నాణ్యత,తిరుమల ఆయిల్‌కెమ్ ఫ్యాక్టరీ నిర్మాణం,భవిష్యత్తులో ఆయిల్‌పామ్ గెలల కొనుగోలు వంటి అంశాలపై సంబంధిత అధికారులను,కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.తిరుమల ఆయిల్‌కెమ్ కంపెనీ ఫ్యాక్టరీ నిర్మాణ పనుల పురోగతిపై కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మనీష్ బురారియాతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని,అక్టోబర్ నెలలో ఫ్యాక్టరీని ప్రారంభించి కార్యకలాపాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కంపెనీ ప్రతినిధులు వివరించారు.నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి రైతులకు సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.రైతులకు నాణ్యమైన ఆయిల్‌పామ్ మొక్కలే అధిక దిగుబడులకు,దీర్ఘకాలిక ఆదాయానికి పునాదిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.మొక్కల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ఉత్తమ నాణ్యత గల నాట్లను మాత్రమే రైతులకు సరఫరా చేయాలని కంపెనీ




ప్రతినిధులను ఆదేశించారు.రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో పొడి వాతావరణ పరిస్థితులు,వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.వీబీ-జీ రామ్ జీ పథకం కింద 100 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తున్న ఫార్మ్ పాండ్లను ఆయిల్‌పామ్ రైతులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.వర్షపు నీటిని ఫార్మ్ పాండ్లలో నిల్వ చేసుకుని అవసరమైన సమయంలో ఆయిల్‌పామ్ తోటలకు అందించడం ద్వారా పొడి పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని వివరించారు.డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్, ఫార్మ్ పాండ్లు వంటి నీటి సంరక్షణ పద్ధతులను పాటిస్తూ ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని రైతులకు సూచించారు.ఆయిల్‌పామ్ తక్కువ నీటి వినియోగంతో దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే వాణిజ్య పంటగా అభివృద్ధి చెందుతోందని,జిల్లాలో అనుకూలమైన భూములు,నీటి వనరులు ఉన్న రైతులు ఈ పంట సాగు వైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్,తిరుమల ఆయిల్‌కెమ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ బురారియా, సీఈఓ కేశు కల్యాణ్‌కర్,ఉద్యానవన అధికారి మహేష్,వ్యవసాయ అధికారి శ్రీమతి సంధ్య, కూనారం సర్పంచ్ శ్రీ రాజయ్య,జాఫర్‌ఖాన్‌పేట సర్పంచ్ శ్రీమతి యాదగిరి జ్యోత్స్న,కూనారం, జాఫర్‌ఖాన్‌పేట గ్రామాలకు చెందిన రైతులు, ఆయిల్‌పామ్ సాగుదారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అగ్నివీర్ ఇంటర్వ్యూ ఉంది... అబుదాబి నుంచి రప్పించండి

## 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' ని ఆశ్రయించిన యువకుడి తల్లి




గల్ఫ్ యజమాని వదిలిపెడితేనే... సైనికుడిగా అవకాశం
వీసా రద్దు, వాపస్ పంపడానికి 1.08 లక్షల జరిమానా

**భారత సైన్యం నిర్వహిస్తున్న 'అగ్నివీర్' రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఎంపిక ప్రక్రియలో పాల్గొనేందుకు వీలుగా తన కుమారుడిని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) రాజధాని అబుదాబి నుంచి అత్యవసరంగా స్వదేశానికి రప్పించాలని కోరుతూ ఓ తల్లి 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' ని ఆశ్రయించారు.**

జగిత్యాల్ ప్రతినిధి జులై 24 (ప్రజాకలం) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాత గూడూరు గ్రామానికి చెందిన కొప్పర్తి అభిలాష్ జగిత్యాలలోని లైసెన్సు కలిగిన ఒక గల్ఫ్ రిక్రూటింగ్ ఏజెన్సీ ద్వారా టూరిస్ట్ వీసాపై ఈ నెల 8న ముంబయి నుంచి అబుదాబి కి వెళ్లారు. అనంతరం ఈ నెల 13న అతనికి ఎంప్లాయిమెంట్ వీసా జారీ అయింది. ఇదే సమయంలో భారత సైన్యం నిర్వహిస్తున్న 'అగ్నివీర్' రిక్రూట్‌మెంట్ ర్యాలీ లో భాగంగా నిర్వహించే ఫిజికల్ స్క్రీనింగ్ (దేహదారుఢ్య పరీక్ష) కు షార్ట్‌లిస్ట్ అయినట్లు అతనికి ఈ నెల 14న ఇ-మెయిల్ అందింది. అయితే, ప్రస్తుతం పనిచేస్తున్న కంపెనీ యాజమాన్యం 4,100 యూఏఈ దిర్హాములు (సుమారు 1.08 లక్షలు) జరిమానా చెల్లించి వీసా రద్దు చేస్తేనే భారత్‌కు పంపిస్తామని షరతు విధించిందని, రిక్రూటింగ్ ఏజెంట్ కూడా అదే విషయాన్ని చెబుతున్నాడని అభిలాష్ తల్లి సుమలత వాపోయారు. తన కుమారుడు అగ్నివీర్ ఎంపిక ప్రక్రియలో పాల్గొనేందుకు వీలుగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని అతడిని అత్యవసరంగా అబుదాబి నుంచి స్వదేశానికి రప్పించాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్ బేగంపేట ప్రజా భవన్‌లో నిర్వహించిన 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లో వినతిపత్రం సమర్పించారు. తన కుమారుడు భారత సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలనే చిరకాల స్వప్నం నెరవేరేలా సహాయం చేయాలని సుమలత, 'సీఎం ప్రజావాణి' స్టేట్ నోడల్ ఆఫీసర్ కె. విద్యాసాగర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన, పేద కుటుంబానికి చెందిన యువకుడికి తగిన సహాయం అందించి అత్యవసరంగా స్వదేశానికి రప్పించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (జీఏడీ)కి లేఖ రాశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి బాధిత కుటుంబానికి మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' హెల్ప్‌డెస్క్ లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, వాలంటీర్ గంగుల మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథం వాటర్ ప్లాంట్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్



ఇబ్రహీంపట్నం జూలై 24 (ప్రజా కలం ప్రతినిధి)

మండలం లోని డబ్బా గ్రామంలో గల మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ నీ రాజాగౌడ్. ఏసీల్స్ (లోకల్ బాడీస్) జగిత్యాల పర్యటించడం జరిగింది. మండల పర్యటనలో భాగముగా వాటర్ ప్లాంట్ లోని నీటి సరఫరా విధానాన్ని మరియు నీటి నాణ్యత పరిమాణాలని అధికారులని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ యం.జానకి, ఎంపిడిఓ చిప్ప గణేష్. తహశీల్దార్ వరప్రసాద్. ఎంపిఓ రామకృష్ణ రాజు, మిషన్ భగీరథ గ్రిడ్ డీఇఇ మెట్ పల్లి బి మల్లేష్, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ లు ఏ వింధ్య రాణి, పి. జ్ఞానేశ్వర్, పి.లత, మేఘ ఏజెన్సీ ప్రాజెక్ట్ మేనేజర్ నాగరాజు, సర్పంచ్ పుప్పాల లక్ష్మీ, ఉప సర్పంచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదినం సందర్భముగా మొక్కలు నాటిన వార్డు సభ్యురాలు

రుద్రంగి, జూలై 24, (ప్రజాకలం ప్రతినిధి) బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామ పంచాయతీ 4వ వార్డు సభ్యురాలు చెప్యాల శిరీష గణేష్ తన నివాస ఆవరణలో జామ మొక్కను నాటి కేటీఆర్ జన్మదినాన్ని పర్యావరణ పరిరక్షణకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధిలో యువతకు స్ఫూర్తినిచ్చే నాయకుడిగా కేటీఆర్ ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రగతి, పచ్చదనం రెండూ సమానంగా ముందుకు సాగాలనే కేటీఆర్ ఆలోచనలకు మద్దతుగా మొక్క నాటినట్లు తెలిపారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఆమె హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



# రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు పై దృష్టి పెట్టాలి

**-ఉద్యానవన అధికారి అర్చన**



గొల్లపల్లి జూలై 24 ప్రజాకలం ప్రతినిధి

గొల్లపల్లి మండలం శంకర్రావుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో డివిజనల్ ఉద్యాన అధికారి అర్చన ఆధ్వర్యంలో ఎల్ నీ నో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు ఉద్యాన పంటల సాగు, ఆయిల్ పామ్ సాగు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ, ఆధునిక పద్ధతులతో కూరగాయల సాగు లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల సాగు పై రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న పండ్లు, పూలు కూరగాయలు సాగు చేసే రైతులకు వివిధ రకాల సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోలి గంగారెడ్డి ,ఉద్యానవన విస్తరణ అధికారి వంశీ కృష్ణ,వార్డు సభ్యులు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లి - కునారం రైల్వే గేట్ తాత్కాలిక మూసివేత

**- ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని రైల్వే అధికారుల సూచన**

పెద్దపల్లి,జూలై 24:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి-కునారం రోడ్డులోని రైల్వే గేట్ వద్ద అత్యవసర రైల్వే ట్రాక్ మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.ఈ ట్రాక్ భద్రతా పనుల కారణంగా జూలై 25 ఉదయం 6 గంటల నుండి జూలై 31 సాయంత్రం 7 గంటల వరకు ఆ మార్గంలో రోడ్డు రవాణా రాకపోకలను పూర్తిగా మూసివేయనున్నట్లు స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో ప్రయాణికులు,వాహనదారులు ఈ విషయాన్ని గమనించి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు కోరారు.ప్రయాణికులకు కలుగుతున్న అసౌకర్యానికి రైల్వే శాఖ చింతిస్తోందని, తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్ల నిమిత్తం ఈ ముందస్తు సమాచారాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో,స్టేషన్ హౌస్ ఆఫీసర్,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్,ఆర్టీసీ మేనేజర్,లారీ,ఆటో అసోసియేషన్ ప్రతినిధులు,వివిధ గ్రామాల సర్పంచ్‌లు మరియు ప్రెస్ క్లబ్‌కు లేక ద్వారా తెలియజేసినట్లు అధికారులు పేర్కొన్నారు.



## మేడిపల్లి సబ్‌స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక..

– మొబైల్ విద్యుత్ సేవా వాహనం ప్రారంభం



మెట్ పల్లి రూరల్, జూలై 24:(ప్రజా కలం);జగిత్యాల జిల్లా మేడిపల్లి (పడమర) 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక (సి జి ఆర్ ఎఫ్ ) నిర్వహించారు. కార్యక్రమానికి సి జి ఆర్ ఎఫ్ చైర్‌పర్సన్ చవాన్ జైవంత్‌రావు, టెక్నికల్ మెంబర్, ఫైనాన్స్ మెంబర్ పి. శ్రీనివాస్, జగిత్యాల సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శనం, టెక్నికల్ డివిజనల్ ఇంజనీర్ గంగారాం, మెట్‌పల్లి డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేడిపల్లి (పడమర), ఇబ్రహీంపట్నం, రాఘవపేట, మల్లాపూర్ విద్యుత్ సెక్షన్లకు చెందిన వినియోగదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు సమస్యలను ఓపికగా విని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

అనంతరం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు త్వరితగతిన మరమ్మతులు చేపట్టి విద్యుత్ పునరుద్ధరణను వేగవంతం చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మొబైల్ విద్యుత్ సేవా వాహనాన్ని అధికారులు ప్రారంభించారు. ఈ వాహనం ద్వారా వినియోగదారులకు మరింత వేగంగా సేవలు అందించనున్నట్లు తెలిపారు.

## ఓటర్ల జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండాలి

– ప్రభుత్వ విప్ విజయరమణ రావు



పెద్దపల్లి,జూలై 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు. పెద్దపల్లి పట్టణ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,పట్టణ కౌన్సిలర్లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో విప్ విజయరమణ రావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా కాంగ్రెస్ నాయకులు,కౌన్సిలర్లు క్షేత్రస్థాయిలో బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు.కేవలం ఎన్నికల సమయాన్నే కాకుండా,ముందస్తుగానే ప్రతి కౌన్సిలర్ తమ వార్డుల్లోని ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికి సర్వేకు వచ్చినప్పుడు ప్రజలు తప్పకుండా సహకరించాలని కోరారు.ఓటర్లందరూ తమ పేరు, చిరునామా,కుటుంబ వివరాలు తదితర సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇటీవల పలు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల్లో గందరగోళం సృష్టించి,ఓట్లను తొలగించడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూసిన సందర్భాలు చూశామని,తెలంగాణలో అలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక రాజకీయాలకు తావు లేదని ఆయన స్పష్టం చేశారు.ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పట్టణ కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,బూత్ లెవెల్ ఏజెంట్ ఉండి,ప్రతి అర్హుడి ఓటు జాబితాలో ఉండేలా ప్రజలకు సహాయసహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు

ఎండపల్లి, జూలై 24 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని రాజారాంపల్లి గ్రామం లో దోమల బెడదను నివారించేందుకు గ్రామపంచాయతీ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. వర్షాకాలం ప్రారంభం కావడంతో పాటు పరిసర ప్రాంతాల్లో నీరు నిలవడం వల్ల దోమల ఉధృతి విపరీతంగా పెరిగింది. దీంతో ప్రజలు మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి విషజ్వరాల బారిన పడే ప్రమాదం పొంచి ఉంది. ఈ విషయాన్ని గమనించిన గ్రామ సర్పంచ్ సంఘ రమేష్ యాదవ్ తక్షణమే స్పందించి,గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని అన్ని వీధులు మరియు కూడళ్లలో దోమల నివారణ మందుతో గ్రామ పంచాయతీ సిబ్బంది మురుగుకాలువలు,నివాస ప్రాంతాల వెనుక భాగాల్లో దోమల నివారణ పొగను విస్తృతంగా వెదజల్లారు. అంటువ్యాధులు ప్రబలకుండా ముందుస్తు జాగ్రత్తగా చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీపై ఐనవోలులో నిరసన

రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్టులను ఖండిస్తూ మోదీ దిష్టిబొమ్మ దహనం



ఐనవోలు, జూలై 24:-(ప్రజా కలంప్రతినిధి)నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారాన్ని ఖండిస్తూ, ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీల అరెస్టులను వ్యతిరేకిస్తూ ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి ఆందోళన వ్యక్తం చేశారు.వర్ధన్నపేట శాసనసభ్యులు కె. నాగరాజు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్ నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నకరకంటి మోహన్ గౌడ్ మాట్లాడుతూ, నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులపై పోలీసులు కఠినంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతును అణిచివేయడం ద్వారా అధికారాన్ని నిలబెట్టుకోలేరని, ప్రజల తీర్పే అంతిమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్ధన్నపేట ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి కృషి చేయాలి

–నూతన సూపరింటెండెంట్ వీరిన్‌కు ఎంజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పసునూరి మురళి శుభాకాంక్షలు

–రోగులకు 24 గంటల నాణ్యమైన వైద్యమే లక్ష్యంగా పనిచేయాలని సూచన

జులై 24 – ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్/వర్ధన్నపేట)

వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బి. వీరిన్‌కు ఎంజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పసునూరి మురళి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు కొండేటి మహేందర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా సమర్థవంతమైన పాలన అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పసునూరి మురళి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచే విధంగా వైద్య సేవలు ఉండాలని అన్నారు. పేదలు, నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సిబ్బంది పనిచేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు వెంటనే చికిత్స అందేలా 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా గర్భిణులకు మెరుగైన సేవలు అందించి, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించే దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, మందులు, మౌలిక వసతులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా జిల్లా కలెక్టర్‌తో సమన్వయం



చేసుకుని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి సంతృప్తిగా తిరిగి వెళ్లే విధంగా వైద్యులు, సిబ్బంది సేవాభావంతో పనిచేయాలని, ప్రజారోగ్యమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగాలని మురళి అన్నారు. ఆసుపత్రి అభివృద్ధి, సేవల విస్తరణలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటాయని తెలిపారు. నూతన సూపరింటెండెంట్ డాక్టర్ బి. వీరిన్ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని, ఆసుపత్రిలో సౌకర్యాల మెరుగుదల, రోగులకు సత్వర వైద్యం, సిబ్బంది సమన్వయంతో సేవలందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, ఎంజేఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టుపై వర్ధన్నపేటలో కాంగ్రెస్ భగ్గుమన్న నిరసన

- నీట్ పేపర్ లీక్‌పై ప్రశ్నించినందుకే అక్రమ అరెస్టు చేశారని ఆరోపణ
- మోడీ దిష్టిబొమ్మ దహనం.. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్
- ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆధ్వర్యంలో భారీ నిరసన.. అంబేద్కర్ సెంటర్ దద్దరిల్లిన నినాదాలు



(వరంగల్ /వర్ధన్నపేట) జులై 24 ప్రజాకలం ప్రతినిధి

నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తున్న కాంగ్రెస్ అగ్రనేత, ఎఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వర్ధన్నపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ నిరసన చేపట్టారు. ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు నాయకత్వంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన ధర్నాలో కాంగ్రెస్ శ్రేణులు, మహిళా నాయకులు, యువజన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. "మోడీ డౌన్ డౌన్", "ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి", "రాహుల్ గాంధీపై అక్రమ కేసులు ఎత్తివేయాలి", "నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి" అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన నీట్ పేపర్ లీక్ ఘటనపై సమాధానం చెప్పాల్సిన కేంద్ర ప్రభుత్వం, ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. ప్రజల గొంతుకను అణిచివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సహించదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. డీసీసీబీ చైర్మన్ మొహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ, దేశంలో పరీక్షల నిర్వహణలో పూర్తిగా వైఫల్యం చెందిన కేంద్ర ప్రభుత్వం తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్ష నాయకులపై కక్షసాధింపు చర్యలకు దిగుతోందని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నీట్ పేపర్ లీక్ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేద్కర్ సెంటర్ వద్ద కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులో ఉంచారు. రాహుల్ గాంధీ అరెస్టును వెంటనే ఉపసంహరించుకోవాలని, నీట్ పేపర్ లీక్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు హెచ్చరిస్తూ, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

## వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా

# డా. బి. వీరీన్ బాధ్యతలు

ప్రజారోగ్యమే పరమావధి-సూపరింటెండెంట్ - 24 గంటల వైద్య సేవలే లక్ష్యం

విధుల్లో నిర్లక్ష్యం సహించేది లేదని సిబ్బందికి హెచ్చరిక

సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యం.. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు భరోసా

ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటి పచ్చదనానికి శ్రీకారం

జులై 24, ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)

వరంగల్ జిల్లా వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రికి నూతన సూపరింటెండెంట్‌గా నియమితులైన ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ బి. వీరీన్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తన తొలి ప్రాధాన్యమని ప్రకటించారు. ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా సేవలను మెరుగుపరుస్తామని స్పష్టం చేశారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన డా. వీరీన్, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఆసుపత్రిని ఆదర్శ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాలను సమన్వయం చేస్తూ మెరుగైన సేవలు అందిస్తామని చెప్పారు.ఆసుపత్రిలో ఇప్పటికే నిపుణులైన వైద్యులు, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్న ఆయన, చిన్నచిన్న అనారోగ్య సమస్యలకే ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్యం పొందాలని ప్రజలకు సూచించారు. ప్రజారోగ్యమే తన ప్రధాన కర్తవ్యమని, ప్రతి రోగికి మానవీయ దృక్పథంతో సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఆసుపత్రి సిబ్బంది విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని, నిర్లక్ష్యం లేదా అలసత్వం ప్రదర్శిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టమైన హెచ్చరిక చేశారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని పేర్కొన్నారు.24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. ముఖ్యంగా గర్భిణులకు నాణ్యమైన సేవలు అందించి సాధ్యమైనంత వరకు సాధారణ



ప్రసవాలు జరిగేలా వైద్య బృందంతో సమన్వయం చేస్తామని చెప్పారు. అవసరమైన అన్ని విభాగాల వైద్యులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఆసుపత్రి సిబ్బందికి కూడా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం--పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ప్రాంగణంలో గైనకాలజిస్ట్ డాక్టర్ సోమశేఖర్, ఆర్ఎంఓ డాక్టర్ భరత్‌తో కలిసి వివిధ రకాల మొక్కలు నాటారు. ఆసుపత్రి పరిసరాలను పచ్చదనంతో నింపి రోగులు, వారి బంధువులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను కూడా సిబ్బంది తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ భరత్, రామారావు, మహేందర్, నర్సింగ్ సూపరింటెండెంట్లు విక్టోరియా రాణి, ఫాతిమా, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. కొత్త సూపరింటెండెంట్ బాధ్యతలు చేపట్టడంతో వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు మరింత మెరుగుపడతాయనే ఆశాభావం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

## మురికి కాల్వ వివాదంలో న్యాయం చేయాలని రిటైర్డ్ ఎస్సై కుటుంబం విజ్ఞప్తి

వార్డు కౌన్సిలర్ మానసిక క్షోభకు గురి చేస్తున్నాడని ఆరోపణ

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూలై 24 (ప్రజాకలం): కోరుట్ల పట్టణంలోని డాక్ బంగ్లా ప్రాంతంలో ఇంటి ముందు ఉన్న మురికి కాల్వ అంశంపై స్థానిక 32వ వార్డు కౌన్సిలర్ వసీ ఉర్ రెహమాన్ వసీం తమను వేధిస్తున్నారని రిటైర్డ్ ఎస్సై సయ్యద్ హషం, ఆయన భార్య కనిస్ ఫాతిమా ఆరోపించారు. కనిస్ ఫాతిమా మాట్లాడుతూ, తమ ఇంటి ముందు ఉన్న కాల్వ విషయంలో కౌన్సిలర్ అనుచితంగా వ్యవహరిస్తున్నారని, రూ.25 వేల రూపాయలు ఇస్తే కాల్వను అలాగే ఉంచుతామని, లేకపోతే స్థలాన్ని ఆక్రమించి ఇబ్బందులకు గురిచేస్తామని



బెదిరించారని ఆరోపించారు. తాము ఎన్నో సంవత్సరాలుగా అదే ఇంటిలో నివసిస్తున్నప్పటికీ, ఇటీవల కావాలనే ఒత్తిడి తెచ్చి మానసికంగా వేధిస్తున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధిగా సమస్యలను పరిష్కరించాల్సిన కౌన్సిలర్ తమపై ఒత్తిడి తీసుకురావడం బాధాకరమని పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు,ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని నిష్పాక్షికంగా విచారణ జరిపి న్యాయం చేయాలని రిటైర్డ్ ఎస్సై కుటుంబ సభ్యులు సంబంధించిన అధికాలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలి



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 24 (ప్రజాకలం) పట్టణంలో బి ఎల్ ఏ లు, సూపర్‌వైజర్లతో శుక్రవారంనాడు నిర్వహించిన సమీక్ష సమావేశానికి సర్ కోరుట్ల నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మానాల మోహన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ సర్ ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేయాలని, ప్రతి బి ఎల్ ఏ, సూపర్‌వైజర్ సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రక్రియను 100 శాతం పూర్తి చేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అజేయ్‌తో పాటు కో-ఆప్షన్ సభ్యుడు మాధవ రెడ్డిని జువ్వాడి నర్సింగ్ రావు, మానాల మోహన్ రెడ్డి శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైసుద్దీన్, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, పార్టీ నాయకులు, బి ఎల్ ఏ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## బీజేవైయం పట్టణ ప్రధాన కార్యదర్శిగా విజయ్

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 24 (ప్రజాకలం) భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైయం) మెట్‌పల్లి పట్టణ ప్రధాన కార్యదర్శిగా భీమనాతీ విజయ్‌ను నియమించినట్లు పట్టణ అధ్యక్షుడు గోపనవేణి రమేష్ యాదవ్ తెలిపారు.



ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విజయ్‌కు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు యువత సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, కమిటీ నిర్ణయాలకు అనుగుణంగా యువత సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## 4వ బెటాలియన్ లో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు



హనుమకొండ జూలై 24న ప్రజా కలం ప్రతినిధి : 4వ బెటాలియన్ నందు నేడు బెటాలియన్ కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ అశోక్, సబ్ ఇన్స్పెక్టర్ చరణ్,పోలీసు హెడ్ కాన్స్టేబుల్ శ్రీను,కానిస్టేబుల్ జహూర్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరిగింది.నేటి సమాజంలో సైబర్ నేరాలు రోజురోజుకి పెరిపోతున్నాయని, వీటిపై



ప్రజలకు సరియైన అవగాహన లేక సైబర్ మోసాల వల్ల ఆర్థికంగా, మానసికంగా బలైపోతున్నారు.ఈ సైబర్ మోసాలకు ముఖ్యంగా యువత,సాఫ్ట్ వేర్,ప్రభుత్వ ఉద్యోగులు,రిటైర్డ్ ఉద్యోగులు గురి అవుతున్నారు.యువత ఆన్లైన్ గేమ్స్,ఆన్లైన్ బెట్టింగ్స్‌కు బానిసలుగా మారి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.సైబర్ మోసాలకు గురైన వారు తక్షణమే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రాజేందర్ ఆర్ఐలువిజయ్,రవి,వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్,అధికారులు మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక ఆసుపత్రిలో గైనకాలజిస్ట్‌ను కొనసాగించాలి

### ముథోల్ గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం

### అధికారులకు వినతిపత్రం అందజేయనున్న ప్రజాప్రతినిధులు




తానూర్, జూలై 24(ప్రజా కలం): ముథోల్ సామాజిక ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న గైనకాలజిస్ట్ (ఎంఎస్) వైద్యాధికారిని బోథ్‌కు మార్పు చేయాలన్న నిర్ణయాన్ని రద్దు చేసి ముథోల్‌లోనే కొనసాగించాలని గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. శుక్రవారం ముథోల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ షబానా బేగం ఏజాజోద్దీన్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఈ మేరకు తీర్మానం ఆమోదించారు. గ్రామసభలో సర్పంచ్ మాట్లాడుతూ ముథోల్ మండలంతో పాటు బాసర, తానూర్ మండలాలకు చెందిన ప్రజలు కూడా వైద్య సేవల కోసం ముథోల్ సామాజిక ఆసుపత్రికి వస్తారని తెలిపారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, మహిళలకు గైనకాలజిస్ట్ సేవలు అత్యంత అవసరమని, ఈ వైద్యాధికారిని మార్పు చేస్తే వేలాది మంది మహిళలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గైనకాలజిస్ట్ మార్పు నిర్ణయంపై ప్రజాప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని గైనకాలజిస్ట్‌ను ముథోల్ సామాజిక ఆసుపత్రిలోనే కొనసాగించాలని గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ తీర్మాన ప్రతిని భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య సేవల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ కాశినాథ్‌కు అందజేసి మార్పు ఉత్తర్వులను పునఃపరిశీలించి రద్దు చేయాలని ప్రజాప్రతినిధులు కోరనున్నట్లు తెలిపారు.

## ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

### – దుకాణాలను సందర్శించి అవగాహన కల్పించిన ఈఓ అన్వర్ అలీ




తానూర్,జులై 24(ప్రజా కలం)' పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ముథోల్ గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీ అన్నారు. సింగిల్-యూజ్ ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించేందుకు మండల కేంద్రమైన ముథోల్ లోని పలు దుకాణాలను శుక్రవారం ఆయన సందర్శించి వ్యాపారులు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల భూమి, నీరు, గాలి కాలుష్యానికి గురవడంతో పాటు పశువులు, పక్షులు, మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులు, జూట్ బ్యాగులు, కాగితపు సంచులు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు.
పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, ప్లాస్టిక్ రహిత ముథోల్ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

## పర్వతగిరి రిజర్వాయర్ ను సందర్శించిన ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు

(వరంగల్/ పర్వతగిరి) జూలై 24, ప్రజాకలం ప్రతినిధి పర్వతగిరి మండల కేంద్రంలోని రిజర్వాయర్ ను స్థానిక నాయకులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, కే.ఆర్ నాగరాజు శుక్రవారం సందర్శించారు. ఎల్ నీనో ప్రభావం వల్ల వర్షాలు లేకపోవడంతో రైతులకు ఇబ్బందులు కలగకుండా సందంధిత అధికారులతో మాట్లాడి వ్యవసాయానికి సరిపడ నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని త్వరలో కలిసి ఈ విషయంపై చర్చించి రైతులకు నీరు అందే విధంగా కృషి చేస్తానన్నారు. రైతులు వరి పంటలు కాకుండా అరితడి పంటలు వేసుకోవాలని సూచించారు. రైతులను కాపాడుకునే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఆదేశాలను రైతులు పాటించాలన్నారు. ఎల్ఎండి ద్వారా నీరు వస్తే తప్పకుండా రిజర్వాయర్ నీటిని రైతులకు అందజేస్తామన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, రైతులను కాపాడుకోవాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సావిత్రి, జిల్లా మాజీ అధ్యక్షులు అనిల్ రావు, మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్, గ్రామ అధ్యక్షులు కుసం రాంచందర్, గ్రామ సర్పంచ్ శంకర్, జమలాపురం సర్పంచ్ జున్ను కనకయ్య, సీనియర్ నాయకులు సునీల్ రావు, రమేష్, విజేందర్, దేవరాజ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### -కేక్ కట్ చేసి,మొక్కలు నాటిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

ప్రజా కలం జులై 24 (గద్వాల ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ప్రజల అభిమాన నాయకుడు,భవిష్యత్ తెలంగాణ రాష్ట్ర దిక్సూచి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని మాజీ మున్సిపాలిటీ చైర్మన్ బిఎస్. కేశవ్, పార్టీ నాయకులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు నిర్వహించారు.అంతక ముందు,పార్టీ కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేసి,జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ తెలంగాణ అభివృద్ధికి, పారిశ్రామిక రంగ విస్తరణకు, ఐటీ రంగ ప్రగతికి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం,అభివృద్ధి, సుస్థిరమైన పాలన కోసం కేటీఆర్ ఎల్లప్పుడూ కృషి చేస్తూ దేశవ్యాప్తంగా యువ నాయకులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.జన్మదిన వేడుకలను కేవలం శుభాకాంక్షలకే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమంగా మొక్కలు నాటడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణంపై అవగాహన కూడా పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఐనవోలులో ప్రత్యేక పూజలు

### – ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడు కేటీఆర్

### – కొనియాడిన ఐనవోలు భారత రాష్ట్ర సమితి నేతలు

ఐనవోలు, జూలై 24 (ప్రజా కలంప్రతినిధి):
భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్ నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించి కేటీఆర్ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు పొంది ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకుడు, వరంగల్ మహానగర మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ మాట్లాడుతూ, కేటీఆర్ తన 50వ జన్మదిన వేడుకలను హంగు ఆర్భాటాలకు దూరంగా ఉంచి ఢిల్లీలో ఉద్యమం చేస్తున్న విద్యార్థులకు సంఘీభావం తెలపడం, తెలంగాణ రైతాంగం సాగునీటి సమస్యల నేపథ్యంలో వేడుకలు నిర్వహించకుండా ప్రజా పోరాటంలో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇస్తూ కేటీఆర్ వ్యవహరిస్తున్న తీరు అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో భారత రాష్ట్ర సమితి పార్టీని తిరిగి



అధికారంలోకి తీసుకురావడంలో కేటీఆర్ విజయవంతం కావాలని, ఆయనకు శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పొలపల్లి రామ్మూర్తి, ఆర్షణపల్లి విజయ్ కుమార్ రావు, విద్యార్థి విభాగం కాకతీయ విశ్వవిద్యాలయ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, ఐనవోలు మండల నాయకులు అడ్డగూడి సతీష్, తండ వెంకన్న, కొత్తూరి రాజు, చింత అశోక్, పులి సాగర్, చందు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో మరో మూగజీవి మృతి

### – నెల గడవకముందే పునరావృతమవుతున్న ప్రమాదాలు – ఆందోళనలో గ్రామస్తులు

### – కిందికి వేలాడుతున్న తీగలతో ప్రాణాపాయం.. పట్టించుకోని వైనం

వాజేడు జూలై 24(ప్రజాకలం) ములుగు జిల్లా వాజేడు మండలం గొల్లగూడెం (కంకల గుట్ట) సమీపంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం మరో నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. శ్రీరాంనగర్ గ్రామం తాటి నారాయణమూర్తికి చెందిన మూగజీవి విద్యుత్ తీగ తెగిపడ టంతో అక్కడికక్కడే మృతి చెందింది. నెల రోజులు గడవకముందే పలు ప్రాంతంలో విద్యుత్ ప్రమాదం జరగడంతో రైతులు, గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్త న్నారు. మండలంలోని పలు గ్రామాల్లో, పొలాల్లో మరియు ఇళ్ల ముందు విద్యుత్ తీగలు ప్రమాదకరంగా కిందికి వేలాడుతున్నాయని... ఎప్పుడు ఏ ముప్పు ముంచుకొస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం వల్లే ఈ



ప్రాణ నష్టం జరిగిందని గ్రామస్తులు మండిపడుతున్నారు. పొలాల్లో మేతకు వెళ్లే మూగజీవాలు ఇలా విద్యుత్ ఘాతానికి గురై మృత్యువాత పడుతుండటంతో పాడి రైతులు లబోదిబోమంటున్నారు. పశువులకే ఈ గతి పడితే, ఇక పొలాలకు వెళ్లే తమ ప్రాణాలకు రక్షణ ఎక్కడని రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కనీస బాధ్యతలు చేపట్టని విద్యుత్ అధికారులకు శిక్ష ఉండదా....? అంటూ రైతులు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, వేలాడుతున్న ప్రమాదకర విద్యుత్ తీగలను వెంటనే సరిచేయాలని... నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. నష్టపోయిన రైతు నారాయణమూర్తిని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

### FCN అనాధాశ్రమంలో అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి

### కేటీఆర్ జన్మదిన వేడుకలలో భారీగా పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు,ప్రజ ప్రతినిధులు




( షాద్నగర్ జులై 24 ప్రజా కలం ప్రతినిధి )
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని షాద్ నగర్ లోని ఫీజచీ ఆశ్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో అనాధాశ్రమంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అక్కడి వృద్ధులకు ప్రత్యేక భోజనాన్ని ఏర్పాటు చేశారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వృద్ధులకు భోజనం వడ్డించారు.కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని సమాజంలోని నిరుపేదలకు, అనాథలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కేటీఆర్ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గౌస్ జానీ,వాని పాండురంగ రెడ్డి,బిఎస్ సుధీర్,నందారం అశోక్ యాదవ్,మాజీ కౌన్సిలర్లు చింటూ ప్రతాప్ రెడ్డి, ఈశ్వర్ రాజు,యుగంధర్,కానుగు అనంతయ్య,నందకిశోర్,చెట్ల నరసింహ,చిన్న యాదగిరి సర్పంచులు కిరణ్ కుమార్ గౌడ్,భూపాల్ రెడ్డి,నాగిళ్ళ వెంకటేష్,మాదేవ్ రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచులు తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు,మాజీ ఎంపీటీసీ అశోక్ రెడ్డి,భైకాని శివ, యాదవ్ రెడ్డి,శేఖర్ పంతులు, ఆంజనేయులు యాదవ్, తుకారాం, లడ్డు, మన్మధరెడ్డి నాగరాజు, వెంకటేష్ పల్లటి కృష్ణయ్య, కేశంపేట మురళి, రాంచందర్ నాయక్, నరేందర్ రెడ్డి,కాటికే నరేందర్, అబ్బీ, శ్రీనివాస్, హన్మయ్య, చిన్న నాయక్,ప్రవీణ్, వినోద్ నాయక్, రతన్ నాయక్ సంతపూర్ అశోక్,శశి,ఆల్వాల్ శేఖర్,తొమ్మిది రేకుల కోశోర్, బద్రు నాయక్, శేఖర్ యాదవ్,వేములనర్వ మల్లేష్,జిల్లేడు చౌదరి గూడ మండల మాజీ సర్పంచుల సంఘమ్ ప్రెసిడెంట్ మీది గడ్డ బాబురావు,రమేష్ నాయక్,ఎదిర గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి దామోదర్ రెడ్డి, ముష్టి పల్లి గ్రామ సర్పంచ్ జంగయ్య, మల్కాపడ్ గ్రామ సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్లు శ్రీశైలం, హరి నాయక్, నర్సింహులు,పెద్ద ఎల్క చర్ల గ్రామ ఉప సర్పంచ్ గుడిసె బాలరాజ్,తుమ్మలపల్లి గ్రామ ఉప సర్పంచ్ శేఖర్,మాజీ ఎంపీటీసీ రమేష్ నాయకులు జగదీష్, మాన్య నాయక్, నవీన్ పటేల్, జాకారం మల్లేష్, చందు నాయక్,నర్సింహులు, గోవింద్,నాయకులు సలీమ్ భాయ్,బిలాల్ భాయ్,దినేష్ సాగర్,రామ్ చందర్,అల్లాద శేఖర్,నడికుడ సంతోష్ యాదవ్,సరికొండ మల్లేశ్,తమ్మకొండ సురేష్,రమేష్ నాయక్, గోపాల్ గౌడ్,ఇబ్రహీంలడ్డు, కొమరేష్,అన్మరీ రాజు,శేఖర్, ఎలికట్ట మహేష్,భరత్, శివ,నాగేష్, సిద్ధిక్.కొందుర్గ మండలం నాయకులు మహాదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి విశ్వనాథపూర్ సర్పంచ్ సుందు రాములు డిప్యూటీ సర్పంచ్ బాలరాజ్ రేగడి చిలకమరి గోనె నర్సింహ రెడ్డి,బూచంగారి హరీశ్వర్ రెడ్డి శివకిరణ్ రెడ్డి,గోనె వీరేందర్ రెడ్డి ఎడ్ల రవి,మల్లారెడ్డి గూడం రాకేష్,నాగిళ్ల బాలయ్య గుర్ల గణేష్,పామిడి రమేష్,బీ రాఘవేందర్ రెడ్డి పామిడి నగేష్ రాకేష్,ఇంకెపలీ రవి,చింటూ,లతీఫ్ తదితరులుపాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### - జూనియర్ సివిల్ జడ్జి ఆర్.కె. వెంకటరమణ సుహాస్

నిర్మల్, జూలై 24(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని, విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్పడరాదని భైంసా జూనియర్ సివిల్ జడ్జి శ్రీ ఆర్.కె. వెంకటరమణ సుహాస్ అన్నారు. భైంసా పట్టణంలోని గురుకుల ఒకేషనల్ కళాశాలలో "మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు యాంటీ ర్యాగింగ్" అంశంపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తి ఆరోగ్యం, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ర్యాగింగ్ చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని పేర్కొన్నారు. విద్యార్థులు నైతిక విలువలు, క్రమశిక్షణ పాటిస్తూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భైంసా టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సాయికిరణ్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం




యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని అన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు అంజద్ షేక్, దుసంవాద్ చిన్నన్న, కళాశాల చైర్మన్ రామకృష్ణ గౌడ్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.

## హనుమకొండ ఎలక్ట్రానిక్ మీడియా శాటిలైట్ ఛానల్స్ టౌన్ రిపోర్టర్స్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

హనుమకొండ జులై 24 ప్రజా కలం ప్రతినిధి : హనుమకొండ ఎలక్ట్రానిక్ మీడియా శాటిలైట్ ఛానల్స్ టౌన్ రిపోర్టర్స్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షుడిగా దోమ్మటి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా జినుగా వంశీనాథ్,కోశాధికారిగా గడ్డం రాజేష్ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా గోపగాని రమేష్ గౌడ్,హనుమకొండ అమరేందర్,జాయింట్ సెక్రెటరీగా ముంజాల అనిల్ గౌడ్,గౌరవ సలహాదారుడుగా సత్యారం భీమప్ప సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలోని ఎలక్ట్రానిక్ మీడియా శాటిలైట్ ఛానల్ టౌన్ రిపోర్టర్స్ సమస్యల పరిష్కారం, జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.సభ్యులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలుపుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్

### - అంబేద్కర్ సెంటర్లో మానవహారం

(వరంగల్/పర్వతగిరి) జూలై 24, ప్రజాకలం ప్రతినిధి.రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ఐక్యంగా ఇచ్చిన పిలుపుమేరకు పర్వతగిరి మండల కేంద్రంలో విద్యాసంస్థలను బంద్ చేసి అనంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్లో మానవహారం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు ఎన్ఎస్ యు ఐ నాయకులు కందికట్ల అనిల్, భూక్య విజేందర్, స్వేరో నాయకులు కందికట్ల ప్రవీణ్, గారె జయరాజ్ యువజన నాయకులు పృథ్వి గౌడ్, మూడు దేవరాజ్ నాయకులు విద్యార్తి నాయకులు గౌతమ్, జై పాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వెరో నాయకులు గారే జయరాజ్ మాట్లాడుతూ విద్యార్థుల పై జరిగిన లాఠీచార్జిని ఖండిస్తున్నామని, విద్యార్థుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించకుండా వారిపై దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. విద్యార్థులకు అందరూ మద్దతు తెలపాలని కోరారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



## తానూర్‌లో భూగర్భ జలాల సంరక్షణ కార్యక్రమం ప్రారంభం




తానూర్, జులై 24 (ప్రజా కలం): మండల కేంద్రంలో భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటి సంరక్షణే లక్ష్యంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఫారం పాండ్, బోరువెల్ రిచార్జ్ నిర్మాణ పనులను ఎంపీడీఓ శ్రీధర్, సర్పంచ్ సుగంధ-మాధవరావు పటేల్, ఏపీఓ శివలింగయ్య ప్రారంభించారు. వర్షాకాలంలో వృథాగా పోయే నీటిని భూమిలోకి ఇంకింపజేయడం ద్వారా సాగునీటి ఎద్దడిని నివారించవచ్చని వారు తెలిపారు, కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఎలుగుబంటి మృతి కేసులో ముగ్గురు నింధితులు అరెస్ట్

### పరారీలో మరో ఇరువురు, కేసు నమోదు చేసి కోర్టుకు తరలించిన రేంజర్ ఉమా..

తల్లాడ, జులై 24 (ప్రజా కలం న్యూస్): తల్లాడ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని లోకారం అడవుల్లో కొందరు వేటగాళ్లు అడవి జంతువులను వేటాడే క్రమంలో ఎలుగుబంటి మృతి చెందిందని, వాటికి కారణమైన వేటగాళ్లను అరెస్టు చేసి కేసులు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు తల్లాడ ఫారెస్ట్ రేంజర్ ఉమా తెలిపారు. శుక్రవారం తల్లాడ లో ఆమె నిందితులను అరెస్టు చేసి మాట్లాడుతూ ఈనెల 23న విశ్వసనీయ సమా చారం మేరకు అటవీశాఖ అధికారులు లోకవరంలో అటవీ ప్రాంతాన్ని పరిశీలిం చగా ఎలుగుబంటి మృతి చెందింది, ఘటన స్థలములు 2.20 కిలోల బైండింగ్ వైర్ కాయిలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించి బాధ్యులైన వారిలో ముగ్గురిని అరెస్టు చేశామని, మరో ఇరువురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. అటవీశాఖ 1972 చట్టాల కింద కేసు నమోదు చేసి సత్తుపల్లికి రిమాండ్ చేసినట్లు వెల్లడించారు. వన్యప్రాణుల సంరక్షణకు అటవీశాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, విద్యుత్ లైన్ల ద్వారా వేట, విష ప్రయోగం, ఉచ్చులు ఏర్పాటు చేయడం వంటి అక్రమ చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.




## డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణను కలిసిన టీపీసీసీ వైస్ ఛైర్మన్ నారపోగు వెంకటేశ్వర్లు..

తల్లాడ జులై 24 ప్రజా కలం న్యూస్
కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ని టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ నారపోగు వెంకటేశ్వర్లు కలిశారు. శుక్రవారం ఖమ్మంలోని డీసీసీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియామకం అయిన సందర్భంగా వెంకటేశ్వర్లును ఆయన ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. డిసిసి అధ్యక్షులకు వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాపా అప్పయ్య, వైరా మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కాపా సుధాకర్ ఉన్నారు.



# ఎల్‌నినో ప్రభావం తీవ్రతపై రైతులకు అవగాహన

## తక్కువ నీటితో సాగయ్యే పంటల వైపు మళ్లాలని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సూచన



పాలేరు జులై 24( ప్రజా కలం న్యూస్)కూసుమంచి ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో ఏర్పడుతున్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి (డీఏఓ) శ్రీ పుల్లయ్య సూచించారు. కూసుమంచి మండలంలోని కొత్తూరు, ఎర్రగడ్డ తండా, నరసింహులగూడెం గ్రామాలను సందర్శించిన ఆయన రైతులతో సమావేశమై ఎల్‌నినో ప్రభావం వల్ల వ్యవసాయ రంగంపై పడే ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం కూసుమంచి మండలంలో 56 శాతం వర్షపాతం లోటు నమోదైందని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది భూగర్భ జలమట్టం గణనీయంగా దిగజారిందని, రానున్న నెలల్లో పరిస్థితులు మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని రైతులను హెచ్చరించారు. ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువగా లేదా అసమానంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నీటి లభ్యతపై అనిశ్చితి నెలకొంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు.వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శాస్త్రీయ పద్ధతుల్లో పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటిస్తూ వాతావరణానుకూల వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సైదులు, మండల వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి, సర్పంచ్ శ్రీ నీలకంఠం, వ్యవసాయ విస్తరణ అధికారి జాని మరి, రైతులు పాల్గొన్నారు.

# త్రాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట కార్యాచరణ

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

## అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, జూలై - 24( ప్రజా కలం న్యూస్) ఎల్నినో దృష్ట్యా జిల్లాలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పకడ్బందీ కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో త్రాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల అవగాహనపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామం వారీగా త్రాగునీటి సరఫరాపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. గ్రామాలు మిషన్ భగీరథ నీటిపై ఆధారపడేవి, స్థానిక వనరుల లభ్యతపై స్పష్టంగా స్టడీ చేయాలని, ఏ ఏ వనరులని వాడుకోవచ్చు, ఏ ఏ వనరులను రీ జనరేట్ చేసుకోవచ్చొ చూడాలన్నారు. గ్రామ గ్రామం క్షేత్ర స్థాయిలో సందర్శించి నీటి వనరుల గుర్తింపు చేయాలన్నారు.గ్రామ సర్పంచ్ లు, వార్డ్ సభ్యులు, ప్రజాప్రతినిధులతో అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి, ఎల్నినో పరిస్థితులు వివరించి, త్రాగునీటి, సాగునీటి, విద్యుత్ పొదుపుగా వాడడంపై చైతన్యం కల్పించాలన్నారు. వర్షాలు తక్కువగా ఉన్నందున నీటి పొదుపుపై అవగాహన కల్పించి, త్రాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నీటి వనరులలో నీరు వృధా, మళ్లింపు జరగకుండా పటిష్ట నిఘా ఉంచాలన్నారు. త్రాగునీటిపై ప్రతిఒక్కరికి అవగాహన ఉండాలని, వచ్చే జూన్, జూలై వరకు దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీ, అంగన్వాడీ, వివో భవనాల నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఫామ్ పాండ్ ల గుర్తింపు చేయాలని, సూచించిన లక్ష్యం మేరకు ఫామ్ పాండ్ ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈ ఇర్రిగేషన్ ఎం. వెంకటేశ్వర్లు, ఎస్ఈ మిషన్ భగీరథ శేఖర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడివో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'నరేందర్ రెడ్డి విజయం నేటి యువతకు స్ఫూర్తిదాయకం': తుంబూరు దయాకర్ రెడ్డి.



ఖమ్మం జులై 24( ప్రజా కలం న్యూస్) ఖమ్మం రాకెట్ శాస్త్రవేత్త మోర్తాల నరేందర్ రెడ్డి సాధించిన విజయం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కొనియాడారు. 'స్కైరూట్ ఏరోస్పేస్' ప్రయోగించిన 'విక్రమ్-1' రాకెట్ విజయంలో కీలక పాత్ర పోషించిన ఖమ్మం జిల్లా వాసి నరేందర్ రెడ్డిని శుక్రవారం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో దయాకర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్య కుటుంబం నుంచి వచ్చి అంతరిక్ష పరిశోధనా రంగంలో జిల్లా ఖ్యాతిని పెంచడం అభినందనీయమన్నారు. నరేందర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# కూచిపూడి, భరతనాట్యంలో 'లౌఖ్య' ప్రతిభ!

తానూర్, జులై 24(ప్రజా కలం): తన అద్భుతమైన నృత్యకళతో జాతీయ స్థాయిలో తానూర్ మండల పేరును ప్రాచుర్యంలోకి తెచ్చింది బి. లౌఖ్య. ఇటీవల తిరుపతిలో 'అభినవ్ ఆర్ట్స్' ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించిన 26వ జాతీయ స్థాయి



వార్షికోత్సవ పోటీల్లో ఈ చిన్నారి తన నృత్య విన్యాసాలతో ప్రతిభ చాటి అందరినీ మంత్రముగ్ధులను చేసింది. భైంసాలోని ప్రముఖ డ్యాన్స్ స్కూల్‌లో శిక్షణ పొందుతున్న లౌఖ్య.. కూచిపూడి, భరతనాట్యం విభాగాల్లో ప్రదర్శించిన శ్రద్ధా సక్తులకు, భావోద్వేగ ప్రకటనలకు న్యాయనిర్ణేతలు నీరాజనాలు పలికారు. ఆమె నృత్య ప్రతిభకు ముగ్ధులైన నిర్వాహకులు, వేదికపై ప్రశంసాపత్రంతో పాటు జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ప్రస్తుతం తానూర్ మండల కేంద్రంలోని వాగ్దేవి విద్యానికేతన్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న లౌఖ్య, చదువుతో పాటు లలిత కళల్లోనూ ఇంతటి ఉన్నత స్థాయి గుర్తింపు తెచ్చుకోవడంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు, జాతీయ స్థాయిలో పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తెచ్చిన లౌఖ్య ను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో ఆమె మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# జిల్లా అధికారలు ప్రజా ప్రతినిధులకు గురు పూర్ణిమ ఆహ్వానం అందజేత

నిర్మల్ ,జులై 24(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఈ నెల 29 న వ్యాస గురు పూర్ణిమ శుభ సందర్భంగా బాసర అమ్మ వారి క్షేత్రం లో మూడు రోజుల పాటు గురుపౌర్ణమి ఉత్సవాలు నిర్వహించనున్న సందర్భంగా శుక్రవారం భైంసా లో స్థానిక ముధోల్ శాసనసభ్యులు పవార్ రామరావ్ పటేల్‌లి ను ఆలయ అధికారులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్సవ ఏర్పాట్ల పై ఆలయ ఇ. వో. అంజన దేవి ఎమ్మెల్యే సుధీర్ఘంగా చర్చించారు. భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, వేద పండితులకు సన్మాన కార్యక్రమం తదితర అంశాల పై చర్చ జరిగింది.. ఆలయ పునరనిర్మాణం ప్రారంభం అయినా తరుణం లో నిర్మాణ పనుల విషయమై ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి పలు సూచనలు ఇచ్చారు. ఆహ్వానం సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు ఆశీర్వచనాలు అందజేసి అమ్మ వారి తీర్థ ప్రసాదాలను ఇచ్చారు. అదేవిధంగా నేరుగా స్థానిక భైంసా మున్సిపాల్ చైర్మన్ దత్తాత్రి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరావు పటేల్ బైంసా సబ్ కలెక్టర్ సాకేత్ కుమార్ తో పాటు అదనపు ఎస్పీ సాయికిరణ్ అదేవిధంగా, నిర్మల్ నియోజకవర్గం శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి,



ఖానాపూర్ ఎమ్మెల్యే వెడుమా భోజ్జు, మాజీ మంత్రి, ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ శ్రీహరి రావు, నారాయణ రావు పటేల్, విట్టల్ రెడ్డి, సోమలింగారెడ్డి, తో పాటు జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల కలెక్టర్ భావేష్ కుమార్, జిల్లా ఉన్నత అధికారులకు అదేవిధంగా ప్రజాప్రతినిధులకు ప్రతి ఒక్కరికి గురుపౌర్ణిమ ఆహ్వాన పత్రికలను బాసర ఆలయ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ, గంగ శ్రీనివాస్, పి ఆర్ ఓ నారాయణ పటేల్ ఆలయ అర్చక సిబ్బందితోపాటు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడుల విద్యార్థుల యూనిఫామ్ తయారీ వెంటనే పూర్తి చేయాలి:

## భూగర్భ జలాల సంరక్షణకు చర్యలు వేగవంతం చేయాలి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



నిర్మల్ జూలై 24 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వ బడుల విద్యార్థులకు అందించే యూనిఫామ్ ల తయారీ వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు.

సిఎస్ సంజయ్ జాజు శుక్రవారం సాయంత్రం హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లతో యూనిఫామ్ ల తయారీ, వాతావరణ పరిస్థితులు, పంటల సాగు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, జిల్లాల వారీగా స్కూల్ యూనిఫామ్ తయారీ వివరాలను సమీక్షించారు. తయారీ పూర్తయిన వెంటనే దుస్తులను పిల్లలకు అందించాలన్నారు. ఇటీవలి కురిసిన వర్షాలు, వాతావరణ పరిస్థితులపై సమీక్షించారు. భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించి జలసిరి కార్యక్రమంలో పనులను వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల వివరాలను తెలుసుకున్నారు. రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రతి మండలంలో ఈ నెల 27, 28, 29 తేదీలలో విత్తన మేళాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి ఈ వీసీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో ఆయన మాట్లాడుతూ, భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించి ప్రజల్లో మరింత విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. పెద్ద ఎత్తున ఫామ్ పాండ్ ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. యూనిఫామ్ ల తయారీ వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు.

ఈ వీసీలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డీఈవో భోజన్న, డిఎంహెచ్ఓ రాజేందర్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, సిపివో గంగారెడ్డి, ఆర్డబ్ల్యుఎస్, నీటిపారుదల ఈఈలు సందీప్, అనిల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పొన్నకల్ గ్రామంలో రీ-సర్వే పనుల పరిశీలన

## - తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష

## - అడ్డాకల్ మండలంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పర్యటన

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జులై 24:

అడ్డాకల్ మండలం లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పర్యటించి పొన్నకల్ గ్రామంలో జరుగుతున్న నాన్ కెడస్టల్ భూముల రీ-సర్వే పనులను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ ఫైళ్ళను తనిఖీ చేశారు.ముందుగా పొన్నకల్ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే పనులను పరిశీలించి, గ్రామ సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

పొన్నకల్-రాచాల గ్రామాల మధ్య ఉన్న సరిహద్దు రేఖ (బౌండరీ లైన్) రీ-సర్వే ప్రక్రియను కలెక్టర్ మ్యాప్ ద్వారా ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రాచాల, పొన్నకల్ గ్రామాల రైతులు, గ్రామస్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, గ్రామస్థుల సహకారంతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రీ-సర్వే సందర్భంగా తలెత్తే సాంకేతిక సమస్యలు లేదా గ్రామస్తులకు ఉన్న సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని, పూర్తి అవగాహన కల్పిస్తూ ఎలాంటి వివాదాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయం ముందు ఉన్న కోనేరు శిథిలావస్థకు చేరుకోవడంతో, దానిని పునర్నిర్మించాలని గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు జిల్లా కలెక్టర్‌ను కోరారు. కోనేరు



పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, సంబంధిత అధికారులతో చర్చించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం అడ్డాకల్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, భూభారతి, మీ సేవ, సాధారణ దరఖాస్తులకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా 60 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్. బి హరిప్రియ,అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. అశోక్, అడ్డాకల్ తహసీల్దార్ కె. శేఖర్, మండల స్థాయిలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# "అనుకోలేదు" ఫాదర్ ఎమోషనల్ పాట విడుదల

## - గోధూరు గ్రామ ప్రజల చేతుల మీదుగా ఆవిష్కరణ

## - టీజీర్ ఫోక్ యూట్యూబ్ ఛానల్‌లో విడుదల



ఇబ్రహీంపట్నం జులై 24 (ప్రజా కలం ప్రతినిధి)

ఇబ్రహీంపట్నం మండలం గోధూరు గ్రామంలో "అనుకోలేదు" అనే ఫాదర్ ఎమోషనల్ ఫోక్ పాటను శుక్రవారం గ్రామ ప్రజల చేతుల మీదుగా టీజీర్ ఫోక్ యూట్యూబ్ ఛానల్‌లో విడుదల చేశారు. నవమాసాలు మోసి కని పెంచిన తల్లిదండ్రులను పిల్లలు పెద్దయ్యాక ఎలా విస్మరిస్తున్నారనే హృదయాన్ని కదిలించే సందేశంతో ఈ పాటను రూపొందించారు. సినీ నటుడు గోధూరు మురళి పర్యవేక్షణలో పాట చిత్రీకరణ జరిగింది. పాటకు డాక్టర్ గూరుడు గణేష్ రచన, గానం అందించగా, తేలుకంటి గంగాధర్ స్వరకల్పనతో పాటు దర్శకత్వం వహించారు. తల్లి పాత్రలో సుజాత, తండ్రి పాత్రలో డాక్టర్ గణేశ్, కొడుకుల పాత్రల్లో డాక్టర్ భూరం సంజీవ్, ఎషమేనీ గణేశ్, కోడళ్ల పాత్రల్లో అలేఖ్య, సత్తమ్మ నటించారు. అలాగే గోపు లలిత, భూరం నారాయణ, తాటికొండ పవన్ ముఖ్య పాత్రల్లో కనిపించగా,జూనియర్ నటులు గూరుడు అభిరామ్, గూరుడు శ్రీహాన్స్ తమ నటనతో ఆకట్టుకున్నారు. కెమెరా బాధ్యతలను గని పటేల్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గోధూరు గ్రామం కళలకు పుట్టినిల్లని, ఇక్కడ ప్రతిభావంతులైన కళాకారులకు కొదవలేదని అన్నారు. భవిష్యత్తులో గోధూరు గ్రామం ఒక చిన్న సినీ పరిశ్రమగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 60 ఏళ్లు దాటిన తల్లులు కూడా ఈ పాటతో సెలబ్రిటీలుగా మారడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి రాజేశ్, ఉపసర్పంచ్ ఓంకార్ లక్ష్మణ్, మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి, మాజీ సర్పంచులు వేముల లింగారెడ్డి, చెట్ల చంద్రశేఖర్ గౌడ్, సినీ నటులు గోధూరు మురళి, భూరం నారాయణ, తాటికొండ పవన్ తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ ప్రజల చేతుల మీదుగా పాటను విడుదల చేయడం విశేషంగా నిలిచింది.

# కూసుమంచిలో ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు



పాలేరు జులై 24(ప్రజా కలం న్యూస్ ) కూసుమంచి మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు సూచనలతో మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, కార్యదర్శి ఆసిఫ్ పాషా ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేకు కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు, బాణా సంచార కార్చి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన ప్రజా సేవలు, తెలంగాణ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు.

# కొండపల్లి శ్రీదేవిని సన్మానించిన మండల అధికారులు..

తల్లాడ, జులై 24 (ప్రజా కలం న్యూస్): తల్లాడ నుండి ఎంపీడీవోగా బదిలీపై వెళ్లిన కొండపల్లి శ్రీదేవిని మండల పరిషత్ అధికారులు శుక్రవారం సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీధర్ రాజు తో పాటు పలు శాఖల అధికారులు ఆమెను శాలువాలతో సన్మానించి సత్కరించారు. తల్లాడలో ఈ ప్రాంత ప్రజలకు ఆమె చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కోటయ్య, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో అధిక మొత్తంలో ఇందిరమ్మ ఇళ్లకు కృషి చేస్తా..

## - కాంగ్రెస్ పార్టీ బీఎల్ ఏ ఇంచార్జ్ రాయల రాము



తల్లాడ, జులై 24 (ప్రజా కలం న్యూస్): తల్లాడ పట్టణానికి రెండవ దఫా ఇందిరమ్మ ఇల్లు అధిక మొత్తంలో వచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ బిఎల్ఎ ఇంచార్జ్ రాయల రాము అన్నారు. శుక్రవారం తల్లాడలో మైసరావు, కృష్ణవేణి దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటిని ఆయన ప్రారంభించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా మంత్రులు, సహకారంతో సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉద్యమం లో వీరమరణం పొందిన విద్యార్థినికి అశ్రునివాళులు

## తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు: డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ (దళితరత్న)

ఖమ్మం జులై 24( ప్రజా కలం న్యూస్) దేశవ్యాప్తంగా జరిగిన నీట్ పేపర్ లీకేజీ నిందితులను కఠినంగా శిక్షించాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని ప్రజాస్వామ్యంగా శాంతియుతంగా ఢిల్లీలో ధర్నా చేస్తున్న విద్యార్థులపై



లాఠీచార్జి జరిపించిన, విద్యార్థులు ప్రాణాలకు సైతం తెగించి పోరాడి గాయాలపాలై ప్రాణాలు పోయిన ఇంతవరకు పట్టించుకోకుండా వారి పట్ల సానుభూతిని కూడా కనిపించకుండా ఉన్న భారత దేశ ప్రధాని మోడీ కేంద్ర హోం శాఖ మంత్రి అమీషాలు విద్యార్థి మృతికి బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని తెలంగాణ రాష్ట్ర మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపకులు జన్ను కనకరాజు మాదిగ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సుప్రీంకోర్టు కలగజేసుకొని దేశంలో జరుగుతున్న దమనకాండ ను వెంటనే భారతదేశ అత్యున్నత ఉన్న స్థానం సుప్రీంకోర్టు కలగజేసుకుని రాజ్యాంగ బద్ధంగా చట్ట ప్రకారం వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలని సుప్రీంకోర్టు ధర్మాస్నానికి ఆయన విజ్ఞప్తి చేశారు . మరణించిన విద్యార్థిని కుటుంబానికి తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర కమిటీ తరఫున వ్యవస్థాపకులు జన్ను కనకరాజు మాదిగ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ తెలంగాణ ఉద్యమకారులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విద్య కోసం పోరాడి ప్రాణాలు త్యాగం చేసిన గాయపడిన విద్యార్థులకు మద్దతుగా దేశంలో ఉన్న ప్రతి ఒక్కరు వారికి అండగా నిలబడి ఖండించాలని ఆయన కోరారు. విద్య ఆయుధంగా పోరాడి ప్రాణాలర్పించిన విద్యార్థినికి ఉద్యమ అభివందనాలు తెలియజేశారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

## మూడుసార్లు కోర్టు ఆదేశాలు ఉల్లంఘించడం కోర్టు చరిత్రలో లేదు

హైదరాబాద్: లోతుకుంట భూములపై తెలంగాణ హైకోర్టులో మరోసారి విచారణ జరిగింది. హైడ్రా తరుపున ఏజీ సుదర్శన్ రెడ్డి విచారణకు హాజరయ్యారు. హైడ్రా కమిషనర్ పైమరోసారి కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రెవెన్యూ, నీటిపారుదల చట్టాలు కాకుండా హైడ్రా చట్టమొక్కటే ఉందా? అని ప్రశ్నించింది. తెలంగాణ హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించడం హైడ్రాకు అలవాటుగా మారిందని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకే భూమి విషయంలో 3 ధిక్కారణ పిటిషన్లు వచ్చాయని హైకోర్టు సూచించింది. మూడుసార్లు కోర్టు కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడం కోర్టు చరిత్రలో లేదని కోర్టు హైడ్రా కమిషనర్‌కు చురకలంటించింది. కోర్టు ధిక్కారణ ఉత్తర్వుల్లో అప్పీల్ చేయకుండా మళ్లీ భూమిలోకి వెళ్లడం తీవ్రనేరమని హైకోర్టు పేర్కొంది. పూర్తి స్థాయి అఫిడవిట్ దాఖలుకు సమయం కావాలని ఏజీ ధర్మాసనాన్ని కోరారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాలణలతో అఫిడవిట్ దాఖలు చేయాలన్న హైకోర్టు విచారణను సోమవారానికి వాయిదా వేసింది. హైకోర్టు శాంతాశ్రీరామ్ భూమిలో ఆర్మీ రక్షణ ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.

## గానుగాపూర్-షిరిడి యాత్ర ప్రారంభం

### -రూ.3,500కే గానుగాపూర్,షిరిడి భక్తి యాత్ర..

పటాన్‌చెరు, జులై 24 (ప్రజా కలం) ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బీహెచ్ఈఎల్ డిపో ఆధ్వర్యంలో గానుగాపూర్, పండరీపూర్,షిరిడి, శనిసింగాపూర్,తుల్జాపూర్ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక భక్తి యాత్ర ప్యాకేజీని ప్రకటించారు. జూలై 31 రాత్రి 8 గంటలకు కేపీహెచ్‌బీ నుంచి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరనున్నట్లు డిపో మేనేజర్ వి.మోహన్ రావు తెలిపారు. ఆగస్టు 1న గానుగాపూర్, పండరీపూర్, షిరిడి దర్శనాలు,ఆగస్టు 3న శనిసింగాపూర్,తుల్జాపూర్ దర్శనాలు నిర్వహించి ఆగస్టు 4న హైదరాబాద్‌కు చేరుకుంటారు.టికెట్ ధర రూ.3,500గా నిర్ణయించారు. బీహెచ్ఈఎల్,ఆర్‌సీ పురం, అశోక్‌నగర్,బీరంగూడ, లింగంపల్లి,అమీనాపూర్, చందానగర్,మదీనాగూడ, మియాపూర్,కూకట్‌పల్లి ప్రాంతాల భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వి. మోహన్ రావు కోరారు. టికెట్లను ఆన్‌లైన్‌లో లేదా 8500309052, 9063400960, 7382814249, 7382814582 నంబర్లలో బుక్ చేసుకోవచ్చన్నారు..

## బాలాపూర్ డివిజన్ లో సర్ ప్రక్రియను పరిశీలించిన మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి

మహేశ్వరం, జులై 24, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్



డివిజన్ లో జరుగుతున్న సర్ ప్రక్రియను పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి డివిజన్ పరిశీలకులుగా విచ్చేసిన సురేష్ రెడ్డి తో పాటు డివిజన్ లో జరుగుతున్న సర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు నిరుడు శ్రీరాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చిగిరింత దయాసాగర్ రెడ్డి, నాయకులు బలింగని జంగయ్య, గొరిగే శ్రీశైలం, ఇక్కె శ్రీను, బద్దం రాము గౌడ్, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కె కొండల్, సంరెడ్డి మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బీరంగూడ గుట్టలో వరుణ యాగం

### -వరుణ యాగంతో
### రాష్ట్ర సుభిక్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు..

పటాన్‌చెరు, జులై 24 (ప్రజా కలం) ప్రతినిధి

తెలంగాణలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు,ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అమీన్‌పూర్ మండలంలోని చారిత్రాత్మక బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ



మల్లికార్జున స్వామి దేవాలయంలో శుక్రవారం వైభవంగా వరుణ యాగం నిర్వహించారు.ఆలయ కార్యనిర్వహణాధికారి దేవనాదం,ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకుడు ప్రహ్లాద్ నేతృత్వంలోని వేద పండితులు 108 కలశాలతో వరుణ జపం, వరుణ హోమం,రుద్రాభిషేకం, కలశాభిషేకం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.దేవనాదం మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా ఈ వరుణ యాగాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ,బీరంగూడ గుట్టలో స్వామివారి అనుగ్రహంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ యాగం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు,వేద పండితులు,ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు..



## నీట్ లీక్‌పై జీఎంఆర్ ఆగ్రహం..

### -విద్యార్థుల పోరాటానికి బీఆర్ఎస్ అండ..
### -కేంద్రంపై జీఎంఆర్ ఘాటు విమర్శ..



పటాన్‌చెరు,జులై 24 (ప్రజా కలం) ప్రతినిధి

నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీలు, విద్యార్థులపై ఢిల్లీలో జరిగిన పోలీసు చర్యలకు నిరసనగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం చేపట్టిన ఉద్యమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మద్దతు ప్రకటించారు.విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులు, యువకులు ద్విచక్ర వాహనాలు, 300కు పైగా కార్లలో ర్యాలీగా బయలుదేరారు.పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12 ఏళ్లలో 158 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని ఆరోపించారు.నీట్ వంటి పరీక్షల లీకేజీలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటోందని, ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్,బాష్పవాయు ప్రయోగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.విద్యార్థుల పోరాటానికి భారత రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి సమన్వయకర్త ఆదర్శ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువత, విద్యార్థి విభాగం కార్యకర్తలు పాల్గొన్నారు..

## నేదునూరు గ్రామానికి చెందిన బాలకృష్ణ రాములు కు ఎల్ ఓ సి చెక్కులు

### -కందుకూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోర్పోలు రాణా ప్రతాప్ రెడ్డి,
### -గ్రామ మాజీ ఉపసర్పంచ్ గంగుల ప్రభాకర్ రెడ్డి
### -జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీ యండి అఫ్జల్ బేగ్



మహేశ్వరం, జులై 24, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి చొరవతో నేదునూరు గ్రామం సాటు బాలకృష్ణ తండ్రి సాటు రాములు కి వైద్య ఖర్చుల నిమిత్తం తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పేషి నుండి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు సహకారం తో ఎల్ ఓ సి (2.50000) రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరు కావడం జరిగి బాలకృష్ణ కి నిమ్స్ హాస్పిటల్ లో ఆపరేషన్ చేయించోకొని పూర్తి ఆరోగ్యంతో డీచ్చార్జ్ అయి ఇంటికి రావడం జరిగింది. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ నాకు సరిఅయినా సందర్భంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందించి నా వైద్య ఖర్చులకు అయ్యే రూపాయలు ప్రభుత్వం తరుపున ఇప్పిచ్చినందుకు గ్రామ నాయకులకు, నియోజకవర్గం ఇంచార్జి కెఎల్ఆర్ కి,ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు కి , ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి తన కుటుంబ తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోర్పోలు రాణా ప్రతాప్ రెడ్డి,గ్రామ మాజీ ఉపసర్పంచ్ గంగుల ప్రభాకర్ రెడ్డి, జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీ యండి అఫ్జల్ బేగ్, వార్డు సభ్యులు వరికుప్పల బాబు, సీనియర్ నాయకులు గుమ్మడి సుదర్శన్ రెడ్డి, గంగుల సురేందర్ రెడ్డి,యాంపటి ఆరోగ్య రెడ్డి, పుణ్యమూర్తి శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంకగల్ల పుష్ప దర్శన్, నల్లి లక్ష్మమ్మ, సాటు జయమ్మ,యండి అజారోద్దీన్, నీరటి నాగరాజు,గంగుల రామ్ రెడ్డి, కన్నయ్యగారి రాజేష్, అదిరాల సుధాకర్, బొందల పాండు, నర్సింహా చారి, గోడిశెల కిషోర్, యండి మహమూద్ బేగ్, యండి సోహెబ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించిన అధికారులు.



దుబ్బాక ప్రజాకలం జూలై 24. రాయపోల్ మండలంలోని లింగారెడ్డిపల్లి, బేగంపేట, వీరారెడ్డిపల్లి, మంతూర్, అనాజిపూర్, చిన్నమాసనపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయపోల్ మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో ఈ వానాకాలంలో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వరి సాగుకు బదులుగా జొన్న, సజ్జ, రాగులు, మొక్క జొన్న, కంది, పెసర, మినుము, నువ్వులు, వేరుశెనగ వంటి తక్కువ నీటి అవసరమున్న ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తే మెరుగైన దిగుబడితో పాటు ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందని వివరించారు. ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న ఫార్మ్ పాండ్స్ పథకాన్ని రైతులు వినియోగించుకోవాలని, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా అవసరమైన సమయంలో పంటలకు జీవనాధార నీటిపారుదల అందించి ఎల్‌నినో ప్రభావాన్ని కొంతవరకు తగ్గించవచ్చని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాలను మూడు బృందాలుగా నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి నరేష్, ఏపీఓ జనార్ధన్ తమ తమ బృందాలతో గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు.వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ నీటి పొదుపు చర్యలు చేపట్టి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి ఆర్థిక నష్టాలను నివారించుకోవాలని అధికారులు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతి నిధులు, అన్ని గ్రామాల సర్పంచులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు, వ్యవసా య శాఖ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తగా ఎన్నికైన ముగ్గురు డివిజన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి చల్ల బాల్ రెడ్డి సిద్దాల శ్రీశైలం

మహేశ్వరం, జులై 24,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ సర్కిల్ లోని మీర్పేట్ పరిధిలోని కొత్తగా ఎన్నికైన ముగ్గురు డివిజన్ ప్రెసిడెంట్లు ప్రశాంతి హిల్స్ సురేందర్ రెడ్డి మీర్పేట్ డివిజన్ చల్ల బాల్ రెడ్డి జిలేల్ గూడ డివిజన్ సిద్దాల శ్రీశైలం మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి ని మీర్పేట్ లోని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా కృషి చేయాలని స్థానిక ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అవి పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని కార్యకర్తలను నాయకులను అందరిని సమన్వయపరచుకుంటూ ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో సరూర్నగర్ మండల ఎంపీటీసీల ఫోరమ్ మాజీ అధ్యక్షులు సిద్ధల దశరథ్, మీర్పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్ సీనియర్ నాయకులు కుంచె నాగేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గిలక రాజు ఎన్నిక

### పానుగంటి పర్వతాలకు కృతజ్ఞతలు తెలిపిన గిలక రాజు

రాజేంద్రనగర్, జూలై 24 (ప్రజా కలం )

రాజేంద్రనగర్ దేవరాజ్ భవన్‌లో గురువారం నిర్వహించిన రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం నాలుగో మహాసభలో గిలక రాజును జిల్లా



వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గిలక రాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్న ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలుతో పాటు జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. అలాగే పార్టీ, సంఘం పట్ల విధేయుడిగా ఉంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. మహాసభలో పాల్గొన్న నాయకులు గిలక రాజుకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన సేవలు సంఘ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు.

## విద్యతోనే భవిష్యత్ మనుగడ

### ఒకేసారి 3 ఉద్యోగాలు సాధించిన సాయికిరణ్
### టీపీసీసీ ఎస్సి డిపార్ట్ మెంట్ ఓం ప్రకాశ్ కు అభినందనలు
### మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం , జులై 24,(ప్రజా కలం)

చదువుతోనే జ్ఞానం,మంచి పేరు, సమాజంలో గుర్తింపు, కుటుంబ గౌరవం, ప్రతీ వ్యక్తి మనుగడ అద్భుతంగా ఉంటుందని లీడ్ ఇండియా అధినేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కందుకూరు మండలం ఆకులమైలారం గ్రామానికి చెందిన బి డి ఎల్ ఉద్యోగి రాణా ప్రతాప్ కుమారుడు అనెమోని సాయికిరణ్ ఒకేసారి 3 ప్రభుత్వ కొలువులు సాధించటం నేటి యువతకు ఆదర్శం, స్ఫూర్తిదాయకమని కె ఎల్ ఆర్ అన్నారు. తుక్కుగూడ కార్యాలయంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అండేకార్ సురేందర్ ఆధ్వర్యంలో సాయికిరణ్ ను ఘనంగా సన్మానించారు. తన సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు ఇన్ కంట్యాక్స్ సూపరింటెండెంట్, జూనియర్ అసిస్టెంట్, గూడ్స్ ట్రైన్ మేనేజర్ ఉద్యోగాలు రాగా ఇన్ కంట్యాక్స్ లో చేరేందుకు సాయికిరణ్ సిద్ధమయ్యారు.అనంతరం టీపీసీసీ ఎస్సీ సెల్ డిపార్ట్ మెంట్ కార్యదర్శిగా నియమితులైన కొంద్ర ఓం ప్రకాశ్ ను సన్మానించారు లక్ష్మారెడ్డి. సోషల్ మీడియా, పార్టీ బాధ్యతలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని కిచ్చెన్న సూచించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, అన్ని విభాగాల నాయకులు, నాయకురాళ్లు పాల్గొన్నారు.




# అక్షర యోధుల ఆపద్బాంధవుడు..

# అండగా నిలిచే 'ఆధ్యుడు'

**-నేడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా జన్మదినం.**

**-జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతర పోరాటం. - సమాజ సేవలో విశిష్ట ముద్ర**

**-నాయకత్వకానికి ఆదర్శంగా నిలిచే నేతగా ప్రశంసలు.**

రాజన్న సిరిసిల్ల, వేములవాడ
జులై 24 (ప్రజా కలం ప్రతినిధి)

పదవిని ప్రతిష్ఠగా కాకుండా బాధ్యతగా భావించినప్పుడు నాయకత్వానికి అసలైన అర్థం తెలుస్తుంది. జర్నలిస్టుల సమస్యను తన సమస్యగా స్వీకరించడం, ఆపదలో ఉన్న సహచరులకు ధైర్యంగా అండగా నిలవడం,సంఘ బలోపేతం కోసం నిరంతరం శ్రమించడం, ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడం, సమాజ సేవలో ముందుండడం ఈ లక్షణాలన్నింటినీ తన వ్యక్తిత్వంలో మేళవించుకున్న గొప్ప నాయకుడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా. ఈ సందర్భంగా శనివారం ఆయన జన్మదినం పురస్కరించుకొని జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా పాత్రికేయులు, యూనియన్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక వేత్తలు, అభిమానులు ఆయనను హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తు న్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్,ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ అయిన లాయక్ పాషా ప్రస్తుతం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) జాతీయ కౌన్సిల్ సభ్యుడు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు,జిల్లా అధ్యక్షుడు, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు,వేములవాడ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా పలు కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.

**జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం**

జర్నలిస్టు కుటుంబానికి ఏ కష్టం వచ్చినా ముందుగా స్పందించడం లాయక్ పాషా ప్రత్యేకత. ముఖ్యంగా జర్నలిస్టులకు ప్రమాదాలు, అనారోగ్యం,ఆర్థిక ఇబ్బందులు, వృత్తిపరమైన సమస్యలు,ఏ పరిస్థితి ఎదురైనా సహచరులకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటారు. మీడియా అకాడమీ ద్వారా అందే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి జర్నలిస్టుకు చేరేలా స్వయంగా పర్యవేక్షించడం ఆయన సేవా నిబద్ధతకు నిదర్శనం.

**ఆపదలో భరోసా... కష్టకాలంలో చేయూత**

ఇటీవల అకాల మరణం చెందిన టీవీ9 రిపోర్టర్ గారదాసు ప్రసాద్ కుటుంబానికి అవసరమైన పత్రాలను సిద్ధం చేయించి సంక్షేమ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవడం ఆయన మానవీయ దృక్పథాన్ని చాటింది. బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా నిలిచిన తీరు జర్నలిస్టు సమాజం ప్రశంసలను అందుకుంది.

**సంఘాన్ని బలోపేతం చేసిన సమన్వయ కర్త**

జిల్లాలోని ప్రతి మండలానికి యూనియన్ కార్యకలాపాలను విస్తరించి సభ్యత్వ నమోదును విజయవంతంగా నిర్వహించారు. యువ జర్నలిస్టుల్లో సంఘ చైతన్యాన్ని పెంపొందిస్తూ,వేములవాడలో జిల్లా మహాసభను ఘనంగా నిర్వహించి మూడు జిల్లాల నాయకత్వాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడం ఆయన సమర్థ నాయకత్వానికి నిదర్శనంగా నిలిచింది.

**ప్రజల పక్షాన కలం...సమాజం కోసం సేవ**



ప్రజా సమస్యలను కథనాల రూపంలో వెలుగులోకి తీసుకురావడమే కాకుండా వాటి పరిష్కారం కోసం అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజలకు వారధిగా నిలుస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ,చెట్ల పెంపకం,పరిశుభ్రత కార్యక్రమాలు,సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

**రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రయోజనం**

ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా భావిస్తూ వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసి అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తున్నారు. విభేదాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాల కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగే నాయకత్వం ఆయన ప్రత్యేకత.

**'ఆపదలో ఆదుకునే అన్న'గా చిరస్థాయి గుర్తింపు**

"సంఘం అంటే పదవి కాదు... సేవ" అనే భావనతో నిరంతరం శ్రమిస్తున్న లాయక్ పాషా జర్నలిస్టుల హక్కులు,గౌరవం, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్నారు. అందుకే సహచర పాత్రికేయులు ఆయనను ప్రేమగా "ఆపదలో ఆదుకునే లాయక్ భాయ్'',అక్షర యోధుల ఆపద్బాంధవుడు ",జర్నలిస్టుల నాయకుడు"గా అభివర్ణిస్తుంటారు.

వృత్తి విలువలను కాపాడు తూ సేవా స్ఫూర్తిని చాటుతూ యువతకు మార్గదర్శకుడిగా,సహచరులకు ధైర్యంగా అండగా నిలుస్తున్న లాయక్ పాషా మరెన్నో విజయ శిఖరాలు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ప్రజాసేవను మరింత విస్తరించాలని జిల్లా,రాష్ట్రవ్యాప్తంగా పాత్రికేయులు,యూనియన్ నాయకులు,అభిమానులు హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.







## పెండింగ్ ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**- ఏబీవీపీ రాష్ట్ర శాఖ శంషాబాద్ జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం -శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కోటి ప్రదీప్**




శంషాబాద్, జులై 24,(ప్రజా కలం) :అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈరోజు శంషాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కోటి ప్రదీప్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు సంబంధించిన సుమారు రూ.11,000 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వం వారి భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది విద్యార్థులకు నాణ్యమైన విద్య, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆశయంతోనని, కానీ ప్రభుత్వాలు మారినా విద్యార్థుల సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పథకాల కంటే విద్యార్థుల విద్యకు ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదు అవి విద్యార్థుల రాజ్యాంగబద్ధమైన హక్కుఅని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ రాజకీయ స్వార్థాల కోసం వారి జీవితాలతో చెలగాటం ఆడితే ఏబీవీపీ చూస్తూ ఊరుకోదని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ దార పవన్ కళ్యాణ్, కార్యవర్గ సభ్యులు భారత్, మహానగర్ కార్యవర్గ సభ్యులు సంజయ్, భారత్, వేణు, పవన్, తిరుపతితో పాటు పలువురు విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో..ఎస్ఐఆర్‌పై స్పీడ్ గేర్

**-ఎస్ఐఆర్ స్పీడ్.. పటాన్‌చెరులో అధికారుల హైఅలర్ట్.!..**

పటాన్‌చెరు, జులై 24 (ప్రజా కలం) ప్రతినిధి

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర పరిశీలన (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు పటాన్‌చెరు నియోజకవర్గంలో అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. ఈ మేరకు పటాన్‌చెరు నియోజకవర్గ కేంద్రంలో ఓటరు నమోదు అధికారి ఆధ్వర్యంలో సహాయ ఓటరు నమోదు అధికారులు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఓటరు జాబితాలో అనుమానాస్పద ఓటర్ల గుర్తింపు, హేతుబద్ధీకరణ,ఓటర్ల వివరాల డిజిటలీకరణ ప్రక్రియపై చర్చించారు. ఈ ప్రక్రియలను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని అధికారులు సూచించారు. బూత్ స్థాయి అధికారులు,రాజకీయ పార్టీల బూత్ స్థాయి ప్రతినిధులు పరస్పర సహకారంతో పనిచేసి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఓటర్ల వివరాల్లో ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా పరిశీలన చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్లు, డిప్యూటీ కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్లు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు మండలాల వారీగా పాల్గొని ఎస్ఐఆర్ పురోగతిపై చర్చించారు..



## కేటీఆర్ జన్మదినం సందర్భంగా 'గిఫ్ట్ ఏ స్మైల్'.. నిరుపేద విద్యార్థినికి మాదాసు శ్రీనివాస్ అండ

గజ్వేల్:24 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఓ నిరుపేద విద్యార్థినికి చేయూత అందించారు. గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీనివాస్--వరలక్ష్మి దంపతుల కుమార్తె కుమ్మరి శ్రీజ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో 562 మార్కులు సాధించి ప్రతిష్టాత్మకమైన బాసర ఐఐఐటీలో ప్రవేశం పొందింది. అయితే ఆమె తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండటంతో ఉన్నత విద్యకు అవసరమైన ఖర్చులు భరించలేని పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని గ్రామ ఉపాధ్యాయుడు,సామాజిక సేవకుడు పులిరాజు మాదాసు శ్రీనివాస్ దృష్టికి తీసుకురావడంతో, కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీజకు అవసరమైన ఫీజు, పుస్తకాలు, ఇతర విద్యా సామగ్రి, కొత్త దుస్తులు, అలాగే ఏడాది విద్యా ఖర్చులకు సరిపడా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ,కేటీఆర్ తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని,ఆయన 50వ జన్మదినం సందర్భంగా 50 మంది పేద విద్యార్థుల చదువుకు బాధ్యత తీసుకుంటానన్న స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అంతేకాకుండా శ్రీజ బాసర ఐఐఐటీలో చదువు పూర్తయ్యే వరకు అవసరమైన సహకారం అందించే బాధ్యత కూడా తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ప్రతిభకు పేదరికం అడ్డంకి కాదని, విద్య ద్వారానే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థిని శ్రీజ మాట్లాడుతూ, తన విద్యకు అండగా నిలిచిన మాదాసు శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపింది. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా బాగా చదివి భవిష్యత్తులో తాను కూడా పలువురికి సహాయం చేసే స్థాయికి ఎదుగుతానని పేర్కొంది. కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలు, ప్రజాసేవకు మరింత శక్తి కలగాలని ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో బంగ్లా వెంకటాపూర్ సర్పంచ్ నాగలక్ష్మి నర్సింలు,మాజీ సర్పంచ్ బాపురెడ్డి,ఉపాధ్యాయుడు పులిరాజు,టీపీటీఎఫ్ నాయకులు జె.శ్రీనివాస్, తాళ్ల నాగరాజు,విద్యాసాగర్,మహేందర్ రెడ్డి,సీనియర్ జర్నలిస్ట్ దాసరి కృష్ణ,బీఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్,అహ్మద్, రవీందర్ గౌడ్,లడ్డు,ఉమర్ తదితరులు పాల్గొన్నారు.



# పీర్జాదిగూడలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

## – గిఫ్ట్ ఏ స్మైల్'లో భాగంగా ఇద్దరు విద్యార్థులకు స్కూల్ ఫీజుల చెల్లింపు
## – మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరం

మేడిపల్లి జూలై 24 ప్రజాకలం

మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. ఐటీ,పారిశ్రామిక, పట్టణాభివృద్ధి రంగాల్లో తెలంగాణను దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, పెట్టుబడుల



ఆకర్షణ,మౌలిక వసతుల కల్పన, మున్సిపల్ సేవల ఆధునికీకరణ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ ఆదర్శనీయమని అన్నారు. రాజకీయ నాయకుడిగానే కాకుండా సమాజ సేవకు ప్రాధాన్యం ఇచ్చే వ్యక్తిగా కేటీఆర్ ఎన్నో సేవా కార్యక్రమాలకు ప్రేరణగా నిలిచారని, ఆయన జన్మదినాన్ని ప్రతి ఏడాది సేవా దినోత్సవంగా నిర్వహించడం బీఆర్ఎస్ కార్యకర్తల సంప్రదాయంగా మారిందని పేర్కొన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన సుబ్రత్ పరిహరి, కిరణ్ కులకర్ణి కుటుంబాల ఇద్దరు విద్యార్థుల స్కూల్ ఫీజులను చెల్లించి వారి విద్యాభ్యాసానికి అండగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. టివిక్స్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం,రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వందలాది మంది ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకోగా, పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల,యూత్ అధ్యక్షులు ప్రభు, నాయకులు జావీద్ ఖాన్ మహిళా, యువజన నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కోతలే లేవని అన్న మీ మాటలు కోతలు అనుకోవాలన్న!

# సబ్ స్టేషన్ లో ఉన్న కోతలు నిజం అనుకోవాలన్నా?

## -మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

బొమ్మలరామారం , జూలై 24 (ప్రజా కలం)

రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ సరఫరాల్లో సాగునీటి, తాగునీటి సరఫరాల్లో పూర్తిగా వైఫల్యం చెందిందని సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి , బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గం, బొమ్మలరామారం మండలం, నాగినేనిపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కట్ట సాయి రెడ్డి ఇటీవల ఆక్సిడెంట్ కు గురై మరణించిన విషయం తెలుసుకొని శుక్రవారం రోజున మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి,మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి తో కలిసి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు, సోలిపేట గ్రామ మాజీ సర్పంచ్ పూడూరి నవీన్ గౌడ్ మాతృమూర్తి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం మండలంలోని సోలిపేట విద్యుత్ సబ్ స్టేషన్ ను ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత తో కలిసి సందర్శించి విద్యుత్ సరఫరా వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సబ్ స్టేషన్ లా బుక్ ను చెక్ చేసి,రైతులకు రోజుకు ఎన్ని గంటల కరెంట్ సప్లై చేస్తున్నారనే వివరాలను పరిశీలించారు అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో పరామర్శించడానికి వచ్చిన నాకు మండలానికి చెందిన మహిళలు రెండు రోజులకు ఒకసారి తాగునీరు వస్తుందని చెప్పడం ఎంతో బాధాకరమని అన్నారు కట్నే



ఇల్లు పెట్టిన పోయేలాగా మిషన్ భగీరథ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా ఐదేండ్లు అమలు చేసింది అని అన్నారు ఉన్న వాటిని నడపడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో తాగునీటి సమస్యతో ప్రజలు బాధపడుతున్నారని అన్నారు తాగునీరు లేక రోడ్ల మీదికి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు కరెంటు కోసం రైతులు ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది అని అన్నారు 24 గంటలు ఇవ్వవలసిన ప్రభుత్వం 12 గంటలకు కుదించవలసిన అవసరం ఏముందని అన్నారు గత మూడు రోజులుగా కరెంటు సరిపోవడం లేదని తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలో కరెంటు సరిపోవడం లేదని రైతులు ధర్నాలు చేయవలసిన దుర్భర పరిస్థితి ఏర్పడిందని అన్నారు కెసిఆర్ చేపట్టిన పథకాలలో కోతలు పెడుతున్నారని అన్నారు రైతులను ఎందుకు ఇబ్బందులు చేస్తున్నారని బట్టి విక్రమార్క గారిని అడుగుతున్నామని అన్నారు కోతలే లేవని చెప్తున్నా ప్రభుత్వం రైతులకు 12 గంటల కరెంటు ఎందుకు ఇస్తున్నారు అని అన్నారు 12 గంటలు ఇస్తున్న కరెంటులో రెండు గంటలు కోత ఎందుకు విధిస్తున్నారని ప్రభుత్వాన్ని నిలదీశారు కోతలే లేవని అన్న మీ మాటలు కోతలు అనుకోవాలన్న సబ్ స్టేషన్ లో ఉన్న కోతలు నిజం అనుకోవాలా అని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు మీ మాటలు కోటలు దాటుతున్నాయి పనులు దాటడం లేదు అని అన్నారు 24 గంటల కరెంటు ఇస్తే రైతులు ఎందుకు ధర్నా చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు రాష్ట్రంలో మీ నిర్లక్ష్యం వలన బొగ్గు నిల్వలు లేకపోవడం వలన కేసీఆర్ పెట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో రెండు యూనిట్లు మూతపడ్డాయి 1600 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయిందని అన్నారు భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో 270 మెగా వాట్లో విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది అని అన్నారు రాష్ట్రంలో 1870 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ఎందుకు ఆగిపోయింది దీనికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నది అని అన్నారు హైదరాబాదులో ఎట్లాగైతే 24 గంటల కరెంటు వస్తుందో రైతులకు కూడా 24 గంటలకు కరెంటు రావాల్సిందేనని బిఆర్ఎస్ పాలసీ అని అన్నారు ఇప్పటికైనా యాదాద్రి, భద్రాద్రి లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు ముళ్ళు కట్టెతో పొడిస్తే తప్ప ఈ ప్రభుత్వం కదలడం లేదని అన్నారు యాదాద్రిలో 1600 మెగావాట్ల విద్యుత్, భద్రాద్రిలో 270 మెగావాట్ల విద్యుత్ ఆపివేసినారని అన్నారు 1870 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉన్న మీ నిర్లక్ష్యం వల్ల రైతుల మీద ప్రేమ లేకపోవడం వల్ల రైతులకు కోతలు పెడుతున్నారని అన్నారు మిషన్ భగీరథ, త్రాగునీటి, సాగునీరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం మండలంలో 10 రైతు బీమాలు పెండింగ్లో ఉన్నాయని ఏవో చెప్పడం జరిగిందని అన్నారు కేసీఆర్ ప్రభుత్వం రైతు బీమా పథకం ద్వారా రైతులకు లబ్ధి చేకూరే విధంగా పథకం పెట్టడం జరిగిందని అన్నారు రాష్ట్రంలో 4 వేల రైతు బీమా పెండింగ్ లో ఉన్నా...

## శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో నకిలీ విమాన టికెట్ల కలకలం

శంషాబాద్, జులై 24, (ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో నకిలీ విమాన టికెట్ల వ్యవహారం కలకలం రేపింది. దుబాయ్ వెళ్లేందుకు విమానాశ్రయానికి వచ్చిన ఇద్దరు నేపాలీ ప్రయాణికులు సమర్పించిన టికెట్లను పరిశీలించిన అధికారులకు అవి నకిలీవని గుర్తించారు. అనుమానం రావడంతో టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించగా అవి ఫోర్జరీ చేసినవిగా తేలినట్లు ప్రాథమిక సమాచారం. దీంతో ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకున్న విమానాశ్రయ అధికారులు విచారణ చేపట్టారు. ఈ నకిలీ టికెట్లు ఎక్కడ తయారయ్యాయి, వాటిని ఎవరి ద్వారా పొందారు, ఈ వ్యవహారం వెనుక ఏదైనా ముఠా ఉందా అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఏర్పాటు పోలీసులు తెలిపారు.

# ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా 4వ మహాసభ గోడ పత్రిక విడుదల

## ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దత్తు నాయక్

మహేశ్వరం,జులై 24,(ప్రజా కలం)

మహేశ్వరశీ మండలం లో ఫాబ్ ఈ సిటీ ముందు ఏఐటియుసి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా 4వ మహాసభ గోడపత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బీ.దత్తు నాయక్ హాజరై విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుక్కుగూడ పట్టణం, ఎస్ ఎస్ ఆర్ కన్వెన్షన్ లో మహాసభ జరగడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్న ప్రాంతంలో మహాసభ నిర్వహించడం కార్మిక వర్గానికి గుర్తింపు తెచ్చే విధంగా ఉంటుందని అన్నారు. ఈ మహాసభలలో కార్మికుల కనీస వేతనాలు, కార్మికులకు వైద్య సౌకర్యాల కోసం ఈఎస్ఐ హాస్పిటల్,కార్మికులకు ఉద్యోగ భద్రత, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు, వలస కార్మికుల సమస్యలు, కార్మికులను పర్మినెంట్ గా గుర్తించాలని, నిర్మాణంగా కార్మికులకు అన్ని విధాల సంక్షేమ పథకాలు అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులకు వారి సమస్యలను పరిష్కారం చేయాలని ఈ మహాసభలలో అనేక తీర్మానాలు చేయడం జరుగుతోంది అని అన్నారు. కార్మిక వర్గం ఐక్యమత్యంగా వారి హక్కుల కోసం పోరాటానికి సన్నద్ధం




కావాల్సిన అవసరం ఉందని ఈ మహాసభ ద్వారా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో జిల్లా నలుమూలల నుండి వచ్చే నాయకత్వానికి ఈ మహాసభ చర్చించడానికి అన్ని విధాలుగా ఉపయోగపడతాయని అన్నారు. ఈ మహాసభను జయప్రదం చేయాలని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమగల రాజు మహేశ్వరశీ మండల కార్యదర్శి ఎన్. యాదగిరి, కల్పన, కళ్యాణి నరసింహ సరోజ పద్మ శివ తదితరులు పాల్గొన్నారు.



## గాజులరామారం విలేజ్‌లో బస్తీల సమస్యలను పరిశీలించిన డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

గాజులరామారం సర్కిల్ పరిధిలోని 278 గాజులరామారం డివిజన్‌లోని గాజులరామారం విలేజ్‌లో పలు బస్తీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ప్రత్యక్షంగా పర్యటించి పరిశీలించారు. ఈసందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడిన ఆయన, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా అంతర్గత సీసీ రోడ్ల లేమి, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు అవసరం వంటి అంశాలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కూన శ్రీనివాస్ గౌడ్ సంబంధిత అధికారులను సంఘటన స్థలానికి పిలిపించి, సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన కొలతలను చేపట్టేలా ఆదేశించారు. అవసరమైన ప్రతిపాదనలను త్వరలోనే ఉన్నతాధికారులకు పంపించి, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు పొందేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈసందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని, ప్రతి సమస్యను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కట్టుబడి పనిచేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు అందుతున్నాయని పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో తగిన అభివృద్ధి పనులు చేపట్టలేదని విమర్శిస్తూ, అందువల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాం సాగర్, యశ్వంత్ రెడ్డి, మల్లికార్జున్, లక్ష్మణ్, సుజిత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, యాదగిరి, రిషి కుమార్, విజయ్, స్థానిక నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, బస్తీవాసులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్ ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు- ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు

కంటోన్మెంట్: జులై 24:ప్రజాకలం ప్రతినిధి

ఆల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్యా పెట్రోల్ బంక్ నుండి భాటియా బేకరీ వరకు శుక్రవారం అక్రమ ఆక్రమణలు, ఫుట్‌పాత్ అడ్డంకుల తొలగింపు కార్యక్రమాన్ని



నిర్వహించ్చినట్లు ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు తెలిపారు. మల్కాజిగిరి సీపీ బి.సుమతి, ట్రాఫిక్ డీసీపీ కె.రాహుల్ రెడ్డి ఆదేశాల మేరకు త్రిములగిరి ట్రాఫిక్ పోలీస్ ఈ డ్రైవ్ నిర్వహించినట్లు స్పష్టం చేశారు. పాదచారుల భద్రత, వాహన రాకపోకలే సురక్షిత వెళ్లడమే లక్ష్యంగా ఫుట్‌పాత్‌లు, ప్రజాస్థలాల ఆక్రమణలను తొలగించినట్లు వెల్లడించారు. రోడ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని వ్యాపారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఆల్వాల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి, ఎస్ఐలు కిషోర్, రాజశేఖర్, సిబ్బంది, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా "గిఫ్ట్ ఏ స్మైల్"

కూకట్ పల్లి, జులై 24, ప్రజా కలం ప్రతినిధి

మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) 50వ జన్మదినం సందర్భంగా "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా వివేకానంద నగర్ డివిజన్ బాగ్ అమీర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకి బ్యాగులు, ప్లేట్లు, ఆట వస్తువులు పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ ప్రతి పుట్టినరోజు నాడు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, దానిలో భాగంగానే ప్రభుత్వ పాఠశాలలో బ్యాగులు, భోజనం చేయడానికి ప్లేట్లు, మరియు ఆడుకోవడానికి అట వస్తువులు ఇవ్వడం జరిగిందని, ఇవన్నీ విద్యార్థులు వాళ్ల మానసిక ప్రశాంతత కొరకు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, సీనియర్ నాయకులు గొట్టుముకుల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, తీగల కృష్ణారావు, విజయలక్ష్మి, సంజీవరావు, జగదీష్ గౌడ్, యాదయ్య, సతీష్, రవీందర్రావు, మురళి, కిరణ్, బాబు, అనిల్, ప్రవీణ్, నవీన్, మల్లేష్, సంతోష్, శ్రీరామ్, శ్రీనివాస్, నరహరి, సంపత్, హరీష్, నరేష్, శ్రీధర్ రావు, అఖిల్, శ్రీనివాస్, జైకుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.



# ఏర్గట్లలో కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ..

## వేముల సమక్షంలో బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు!

## కాంగ్రెస్‌కు షాక్: గులాబీ గూటికి ఏర్గట్ల నాయకులు!

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 24:

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన పలుకూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని మాజీ మంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పార్టీ కండువా కప్పి వారిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.



ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోవడంతో పాటు రాష్ట్ర పరిపాలన అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం కోల్పోవడంతోనే స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమైందని అన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు కేసీఆరేనని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని,అందుకే ఇంకా పాలనా కాలం మిగిలి ఉన్నప్పటికీ పలువురు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు.ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేసి రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారిలో జంగాల గంగాధర్ (వార్డు సభ్యుడు),జోగు చిన్నయ్య,జంగాల లక్ష్మణ్,జంగాల పెద్ద గంగారం,ఎండి అన్వర్,బీర్మా చిన్న గంగారం,పడగల ముత్తన్న తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, మాజీ ఎంపీపీ,సర్పంచ్ ఉపేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ జక్కని మధు,సొసైటీ చైర్మన్ బీర్మా నర్సయ్య,వీరపట్నం నర్సయ్య,వీరపట్నం నరేష్,తుపాకుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ సాధించిన ఉపాధ్యాయుడు

## డాక్టర్ పతాని గంగాధర్‌కు ఘన సత్కారం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 24:

ఇటీవల తెలంగాణ విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ (గ్రాష్ట్ర.ణ) పట్టా పొంది, డాక్టరేట్ సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కుకునూర్) తెలుగు భాషోపాధ్యాయుడు డాక్టర్ పతాని గంగాధర్ ను పీఆర్టీయూ టీఎస్ (గ్రా=ఖ ఖా) వేల్పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.తెలంగాణ విశ్వవిద్యాలయంలో "ఉన్నత పాఠశాల తెలుగు వాచకాలు – అధ్యయనం (1996–2016)" అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా వేల్పూర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఆయనను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ పరిశోధన రంగంలో అత్యున్నత ప్రతిభ చాటడం అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ టీఎస్ వేల్పూర్ మండల శాఖ అధ్యక్షులు బోడ దేవానందం, నిజామాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పెంట జలంధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరాజ్, మండల అసోసియేట్ అధ్యక్షులు రాజేంద్ర, మండల కార్యదర్శి రాకేష్, మండల మహిళా బాధ్యురాలు శైలజ, వేల్పూర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాజన్నతో పాటు పలువురు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఎల్ నినో ఎఫెక్ట్

## ఆరుతడి పంటలపైనే దృష్టి పెట్టాలి!

### - వర్షాభావ పరిస్థితులపై అలర్ట్: ఆరుతడి సాగు వైపు రైతులు మళ్లాలికరువును జయిద్దాం..

### - ఆరుతడి పంటలను సాగు చేద్దాం: అదనపు కలెక్టర్ భుజంగరావు

నిజామాబాద్,
(ప్రజా కలం ప్రతినిధి) జూలై 24 :

నిజామాబాద్ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించేలా అవగాహన కల్పిస్తున్నామని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు అన్నారు.పంటల మార్పిడి విధానం ద్వారా సమకూరే ప్రయోజనాల గురించి వివరిస్తూ, రైతులు ముందుకు వచ్చేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,విద్య, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ,పంటల సాగు,సీజనల్ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 1వ తరగతి



నుండి ఇంటర్మీడియట్ వరకు విద్య అభ్యసించే విద్యార్థులందరికీ 2 జతల ఏకరూప దుస్తులు ఆగస్టు 25వ తేదీలోగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎల్ నినో వర్షబావ పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు వైపు అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని, కందులు,పెసర్లు, కూరగాయల పంటల సాగు శ్రేయస్కరం అని రైతులకు సూచించాలని తెలిపారు.సిజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వీ.సీ అనంతరం అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులతో సమావేశమై సూచనలు చేశారు. ప్రతి రైతుకు అవగాహన కల్పించేలా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, భూగర్భ జల శాఖ అధికారులు కృషి చేయాలని, ప్రజాప్రతినిధుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక విధాలుగా తోడ్పాటును అందిస్తోందని, అర్హులైన ప్రతి రైతు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు నిర్ణీత గడువు లోపు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారుల పరస్పర సమన్వయంతో పని చేస్తూ సకాలంలో విద్యార్థులు అందరికీ ఏకరూప దుస్తులు అందేలా కృషి చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయన్న,జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు,ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కళాశాలల పనులు త్వరగా పూర్తి చేసి బిల్లులు సమర్పించండి - రవికుమార్

# జూనియర్ కళాశాలల్లో సివిల్ పనులను వేగవంతం చేయాలి

నిజామాబాద్,
(ప్రజా కలం ప్రతినిధి) జులై 24 :

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మంజూరైన నిధులతో త్వరగా సివిల్ పనులను, ఎలక్ట్రికల్ పనులను పూర్తి చేసి బిల్లులు సబ్మిట్ చేయాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ ప్రిన్సిపాల్ లను ఆదేశించారు.శుక్రవారం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం ఇంటర్ విద్యా కార్యాలయంలో జరిగింది. జిల్లా ఇంటర్ విద్యా ఆధికారి మాట్లాడుతూ కళాశాలలో ఇతర మరమ్మతులు, ఎలక్ట్రికల్ మరమ్మతులు, అవసరమైన సామాగ్రి కొనుగోలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.

అలాగే కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు కూర్చునే ఫర్నిచర్ ను మరమ్మతులు చేయించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు ప్రిన్సిపాల్ లకు లెక్చరర్లకు శిక్షణ




తరగతులు నిర్వహిం చడం జరుగుతుందని అన్నారు.

ఈ శిక్షణ తరగతులకు అధ్యాపకులకు కేటాయించిన తేదీలలో హాజరయ్యే విధంగా ప్రిన్సిపల్ లు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి ఆదేశించారు . అలాగే ఈ విద్యా సంవత్సరంలో మరిన్ని అడ్మిషన్లను పెంచేందుకు గాను కళాశాల ప్రిన్సిపల్ లు,అధ్యాపకులు సమన్వయంతో ప్రతి గ్రామంలో ఇంకా 10వ తరగతి చదివి కళాశాలల లో చేరని విద్యార్థులను గుర్తించి వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని ఆదేశించారు.

ఇదివరకే అడ్మిషన్లు ఆయిన విద్యార్థుల యు డైసు,ఆధార్ అప్డేట్లు వెంట వెంటనే చేయించాలని ప్రిన్సిపల్ లను జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు.

ఈ విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులకు ఇప్పటినుండి ప్రణాళిక బద్ధంగా విద్యా బోధన చేయడంతో పాటు విద్యార్థిని విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందిం చాలని, సామాజిక స్పృహ ను పెంపొందించాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి ప్రిన్సిపల్ లను ఆదేశిం చారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు స్లిప్ టెస్టులతో పాటు నెలవారి పరీక్షలను నిర్వహించి వారి మార్కులను నమోదు చేయాలని, ఫలితాలను విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియజేయడంతో పాటు విద్యార్థులను గ్రేడుల వారిగా విభజించి ప్రత్యేక శిక్షణను ఇచ్చే విధం గా ఇప్పటినుండి చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు .

అధ్యాపకుల కొరత ఉన్న కళాశాలల్లో వెంటనే అతిథి అధ్యాపకులను నియమించేందుకు చర్యలు తీసుకుంటా మని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. అలాగే బోధన బోధ నేతర సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# పాలకుల వివక్షపై పాత్రికేయులు పోరాటాలకు సిద్ధం కావాలి

## -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య -ఘనంగా కూకట్ పల్లి మహాసభ

**కూకట్ పల్లి,**
**జూలై 24 (ప్రజా కలం ప్రతినిధి)**

తెలంగాణ ఉద్యమంలో త్యాగాలకు సిద్ధపడి పోరాడిన జర్నలిస్టులు పాలకుల వివక్ష కు, నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు కనీసం అక్రెడిటేషన్లు సక్రమంగా ఇవ్వలేని దుస్థితి నెలకొందని, దీనిపై రోడ్లెక్కి ఆందోళన చేయాల్సి దౌర్భాగ్యమైన పరిస్థితి రావడం బాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం కూకట్ పల్లిలోని ఏఎస్ రాజు నగర్ కమ్యూనిటీ హాల్ లో టీడబ్ల్యూజేఎఫ్ కూకట్ పల్లి నియోజకవర్గం మహాసభ ఘనంగా జరిగింది.

ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సహించరానిదని, పాలకుల నిర్లక్ష్యం, వివక్షపై రాబోయే రోజుల్లో పాత్రికేయుల పోరాటం తీవ్రతరం చేయాల్సి వస్తుందని అన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నదని, జర్నలిస్టులకున్న ఏకైక సదుపాయం అయిన రైల్వే చార్జీలో 50 శాతం రాయితీని ఎత్తివేసిందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలపై ఈనెల 27న "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేసి, రాబోయే రోజుల్లో సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఏ రాజకీయ పార్టీకి గానీ, ఏ ఒక్క పత్రికకు గానీ అనుబంధం కాదని, ఈ అపోహలతో జర్నలిస్టులు అయోమయంలో పడొద్దని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాగరాజు గౌడ్, సీనియర్ జర్నలిస్టులు విద్యా వెంకట్, ఎర్ర యాకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, ఉపాధ్యక్షుడు కొండల్ రెడ్డి,హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కూకట్ పల్లి కమిటీ ఎన్నిక**

ఈ మహాసభ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



అధ్యక్షుడిగా ఎర్ర యాకయ్య, ఉపాధ్యక్షుడిగా బొమ్మ గోపి,ప్రధాన కార్యదర్శిగా అంజిబాబు,సంయుక్త కార్యదర్శి గా నాగార్జున,కోశాధికారి గా షబ్బీర్, కార్యవర్గ సభ్యులుగా నాగరాజు గౌడ్,సైదులు, శ్యాం సుందర్,జే. నవీన్, సుజాత, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మహేందర్ తదితరులు ఎన్నికయ్యారు.

### హైడ్రా వేసిన కంచకే కన్నం పెట్టాలని చూస్తున్న

# భూ బకాసురులు

- కోట్లు విలువ చేసే సమాధుల స్థలంపై మళ్లీ పావులు కదుపుతున్న అక్రమార్కులు...
- పర్వతాపూర్ క్రిష్టియన్,ముస్లిం సమాదుల గేటుకు తాళం వేయడంతో ఉలిక్కిపడ్డ బాధితులు
- సమాదులకు సంబందం లేని వ్యక్తి గేట్ కు తాళం వేసి ఫోన్ నెం వ్రాయడంతో....
- మళ్లీ ఏం జరుగుతుందోనని బాధితుల అంతర్మదనం... - మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితులు..
- ఏసిపి,డిసిపి,కమీషనర్,హైడ్రా కమీషనర్ కు ఫిర్యాదు చేస్తామంటున్న బాధితులు

మేడిపల్లి జూలై 24(ప్రజాకలం న్యూస్)
కోట్లు విలువ చేసే పర్వతాపూర్ గ్రామ శివారులోని క్రిష్టియన్,ముస్లిం మైనారిటీ సమాధులను సైతం వదలని అక్రమార్కులు ఆ భూమిని తిరిగి వశపరుచుకోవడానికి మళ్లీ పావులు కదుపుతున్నట్లు అక్కడి పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి.
హైడ్రా ఏర్పాటుచేసిన కంచకే కన్నంపెట్టి మళ్లీ కబ్జాకు పాల్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. జిహెచ్ఎంసి బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి మండలం పర్వతాపూర్ గ్రామ



శివారులో క్రిష్టియన్,ముస్లిం మైనారిటీలకు అప్పటి గ్రామ సర్పంచ్ గతంలో కేటాయించిన సమాధుల స్థలంపై అక్రమార్కులకు సమాధుల బాధితులకు మధ్య పెద్ద వివాదమే చెలరేగింది.చివరికి హైడ్రా సీలింగ్ భూమిగా గుర్తించి గత సంవత్సరం ఫెన్సింగ్ వేసిన విషయం విధితమే. పూర్తి వివరాల్లోకి వెళ్తే



పర్వతాపూర్ గ్రామ శివారులో సర్వేనెంబర్ 1 సీలింగ్ భూములో క్రిష్టియన్ ముస్లిం మైనార్టీలకు కేటాయించిన సమాధుల స్థలంపై భూకబ్జాకోరుల కన్ను పడడంతో సమస్య ప్రారంభం అయ్యింది.తమ సమాధుల స్థలాన్ని కాపాడుకోవడం కోసం బాధితులు చేయని ఉ ద్యమం లేదు,చేయని పోరాటం లేదు, కలవని నాయకుడు లేడు,కలవని అధికారి లేడు ఇవే కాకుండా ధర్నాలు,నిరసనలు చివరికి సమా దుల వద్ద వంటా వార్పు చేసుకుంటూ 110 రోజులు రిలే నిరాహార దీక్షలు చేశారు.దీక్షలు చేస్తున్న సమయంలో రౌడీలు,గూండాలు రాత్రికి రాత్రి టెంట్లు తీసివేయడం,కుర్చీలు విరగొట్టడం,సమాదుల వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన చేతి పంపు బోరును తీసివేసి బాధితులను అనేక ఇబ్బందులకు గురి చేశారు అక్రమార్కులు. అభం శుభం ఎరుగని అమాయకులను భయభ్రాంతులకు గురిచేసి సమాధుల స్థలాన్ని కబ్జాచేసి రూము కాంపౌండ్ వాల్స్ నిర్మించారు.దీంతో బాధితులు స్థానిక మేడివల్లీ పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో,మున్సిపల్,ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ కార్యాలయలలో ఎన్ని ఫిర్యాదులు చేసినా ఫలితం లేకుండా పోయింది.సమస్య పరిష్కారం కాకపోవడంతో లోకాయుక్త, హ్యూమన్ రైట్స్ కమిషన్ లో ఇంకా కేసులు నడుస్తూనే ఉ న్నాయి.ఈ లోగా నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రభుత్వ భూముల పరిరక్షణే ధ్యేయంగా హైడ్రాను ఏర్పాటు చేయడంతో బాధితులు హైడ్రాను ఆశ్రయించారు,దీంతో హైడ్రా స్థానిక ఎమ్మార్వో,ఆర్డీవో ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో సమాధుల స్థలాన్ని మూడు దఫాలుగా క్షుణ్ణంగా పర్యవేక్షించి సర్వే నెం 1 లో ప్రభుత్వ సీలింగ్ భూమిగా గుర్తించి కబ్జాచేసి నిర్మించిన తొలగించి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.ఆ ఫెన్సింగ్ వద్ద క్రిష్టియన్ ముస్లిం మైనారిటీలు లోపలికి వెళ్లడానికి గేటు ఏర్పాటు చేశారు.సమాధుల స్థలాన్ని కూడా వదలని అక్రమార్కులు కోట్లు విలువ చేసే భూమిపై ఆశ చావక గేటుకు వేరొక తాళంవేసి గేటు పిల్లర్ పై నల్ల రంగు వేయడంతో సమస్య మొదటికి వచ్చినట్లు సమాధుల బాధితులు అంతర్మదనానికి లోనవుతున్నారు. సమాదుల బాధితులు శుక్రవారం మేడిపల్లి పోలీసులను కలిసి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఏసిపి, డిసిపి,కమీషనర్ తో పాటు హైడ్రా కమీషనర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుల బాధితులు చెప్పారు. మరణానంతరం ఇంత జాగ కోసం పోరాడుతున్న మాకు హైడ్రాయే అండగా ఉంటుందని మాకు పూర్తి నమ్మకం ఉందని భాదితులు ధీమా వ్యక్తం చేస్తూ హైడ్రాకు వ్యతిరేకంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు హైడ్రాను కోరుతున్నారు.





# అక్రమ షెడ్లకు అడ్డుకట్ట వేసేదెవరు...?

- బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడలో భారీ షెడ్డు నిర్మాణం...
- ఆగ మేఘాల మీద అర్ధరాత్రులు షెడ్డు నిర్మాణ పనులు...
- ఫిర్యాదులు అందినా చర్యలు శూన్యం
- టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనంపై పలు అనుమానాలు..
- అధికారుల తీరుతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

మేడిపల్లి జూలై 24(ప్రజాకలం న్యూస్)
గ్రేటర్ హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో అక్రమ షెడ్ల నిర్మాణాలను నిలువరించలేకపోతున్న అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.అధికారుల అండ చూసుకొని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు.అక్రమ షెడ్ల నిర్మాణాలపై ఫిర్యాదులు అందినా,వార్త పత్రికలలో కథనాలు వెలువడినా మున్సిపల్ అధికారుల్లో కదలిక లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పీర్జాదిగూడలో పెద్ద ఎత్తున నిర్మాణం జరుగుతున్న షెడ్డుపై అధికారులకు ఫిర్యాదులు అందినా ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ షెడ్ల నిర్మాణాల వలన ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. అవినీతి అక్రమాలను సహించేది లేదని ఓపక్క రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నప్పటికీ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో మాత్రం ఇవేవీ పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్న తీరుపట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కోకొల్లలుగా వెలుస్తున్న అక్రమ షెడ్ల నిర్మాణాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# మల్కాజిగిరి లో శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఏర్పాట్లపై సమావేశం

మల్కాజిగిరి,జూలై24(ప్రజా కలం ప్రతినిధి)
మల్కాజిగిరి శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఏర్పాట్ల సమావేశం శ్రీ ఉ జ్జయిని మహంకాళి దేవాలయం మల్కాజిగిరి కమిటీ వారు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో



నిర్వహించారు. 27 జూలై నుండి పండుగ కార్యక్రమం ప్రారంభమై ఆగస్టు 9 నా బోనాలు సమర్పించడం 10 నాడు రంగం,తొట్టెల సమర్పణ కార్యక్రమాలతో ముగుస్తుంది. ఈ సమావేశంలో మల్కాజిగిరి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా పోలీస్ డి ఐ శ్రీను,ఎస్ఐ శంకర్,ట్రాఫిక్ పోలీస్ ఎస్ఐ సూర్య,వాటర్ వర్క్స్ అధికారి సునీల్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ బాల శ్రీనివాస్,విద్యుత్ శాఖ ఏఈ,మున్సిపల్ శాఖ ఇంజనీరింగ్ ఏఈ లతో పాటు వివిధ పార్టీల నాయకులతో కలిసి బోనాల నిర్వాణ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఏ ఏ శాఖలు ఏ విధంగా పనిచేయాలి ప్రజలకు, భక్తులకు సమస్య లేకుండా చూసేందుకు సమన్వయంగా పనిచేసేందుకు పలు సూచనలు ఈ సమావేశంలో చేశారు. ఆలయ కమిటీ వారితోపాటు మాజీ కార్పొరేటర్ శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు జిడి సంపత్, బిజెపి నాయకులు జీడి బాలచందర్,జీడి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఈ డంపింగ్ యార్డ్ గ్రామపంచాయతీ

# పాలకవర్గానికి కనిపించడం లేదా ?

- మహేశ్వరం శివగంగ దగ్గరలో ప్రమాదకరంగా డంపింగ్ యార్డ్
- డంపింగ్ యార్డ్ కారణంగా దోమలు ఈగలతో పెను ప్రమాదంగా మారిన వైనం
- డంపింగ్ యార్డ్ కారణంగా భరించలేని దుర్వాసన
- అటు శివాలయం ఇటు ప్రజల నివాసాలు మధ్యలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తారా
- తక్షణమే మహేశ్వరం గ్రామపంచాయతీ పాలకవర్గం జోక్యం చేసుకొని డబ్బింగ్ తొలగించాలి
- డంపింగ్ యార్డ్ కారణంగా ప్రజలకు లేనిపోని రోగాలు వస్తే బాధ్యులు ఎవరు
- గ్రామ ప్రజలకు ఏం జరిగినా మాకేం సంబంధం లేనట్టు గ్రామపంచాయతీ పాలకవర్గం
- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గద్దగూటి మహేందర్ ముదిరాజ్



మహేశ్వరం, జులై 24,(ప్రజా కలం)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రం ఒకటో వార్డులో శివాలయం ప్రజల నివాసాలు మధ్యలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం పట్ల మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గద్దగూటి మహేందర్ ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ వారే డంపింగ్ చెత్త వేయడం వల్ల కరెంటు పోయినప్పుడు బయటకు వెళ్తే దోమలు ఈగలు భరించలేని దుర్వాసన ఎప్పుడు ఎలాంటి రోగాలు వస్తాయో అని కాలనీ ప్రజలు భయపడుతున్నారని శివగంగ ఆలయానికి భక్తులకు వెళ్తుంటే భరించలేని దుర్వాసన వస్తుందని భక్తులు కూడా ఇబ్బంది పడుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటు ఆలయం అటు కాలనీ ప్రజలు ఉన్నప్పుడు ప్రజల మధ్యలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు ఎవరైనా చేస్తారని ఇలాంటి ఆలోచన ఎందుకు వచ్చిందో వారికే తెలియాలి అన్నారు. డంపింగ్ కారణంగా దోమలు పెరిగి భరించలేని పరిస్థితి వస్తుందని ఇంత జరుగుతున్న గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టించుకోకపోవడం
శోచనీయంగా ఉందన్నారు. ఇక్కడి నుండి డంపింగ్ యార్డ్ తరలించకపోవడం పట్ల మహేందర్ ముదిరాజ్ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే డంపింగ్ యార్డ్ ఇక్కడి నుంచి తొలగించాలని ఇక్కడ చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా చేయాలని ఆయన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని కోరారు. ఇది వర్షాకాలం వర్షాలు పడి దుర్వాసన మరింతగా పెరుగుతుందని తక్షణమే గ్రామపంచాయతీ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. ఇలాగే ఉంటే కాలనీ ప్రజలకు రోగాలు వచ్చి ప్రమాదాలు జరుగుతాయని ఏం జరిగినా మాకు సంబంధం లేనట్టు గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టించుకోరా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల రోగాల పాల ఏమైనా జరుగుతే బాధ్యులు ఎవరవుతారని ఆయన ప్రశ్నించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం బాధ్యత తీసుకుంటుందా అని ప్రశ్నించారు. డంపింగ్ యార్డ్ చెత్తాచెదారం ఇక్కడ నుండి తీసి పరిశుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు. తొలగించాల్సిన గ్రామపంచాయతీ సిబ్బంది ఇక్కడ చెత్త వేస్తే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలకేం సందేశమిస్తున్నారని ఆయన అన్నారు.



# నీట్ పేపర్ లీకేజీకి ప్రధానిదే పూర్తి బాధ్యత

**రాజీనామా చేయాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్..**
**కేంద్ర విద్యశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలి..**
**విద్యార్థులకు మద్దతుగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ర్యాలీ..**

హైదరాబాద్, జూలై 24 (ప్రజా కలం ప్రతినిధి)
కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నీట్ ప్రశ్నపత్రం లీకేజీతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని, దీనికి బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ వెంటనే రాజీనామా చేయాలని



తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు డిమాండ్ చేశారు. నీట్ లీకేజీకి వ్యతిరేకంగా పోరాడుతున్న విద్యార్థులకు మద్దతుగా శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కాలేజీ వరకు కందుల మధు, బొడ్డుపల్లి లింగం, అశోక్ యాదవ్ ల ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పరీక్షల నిర్వహణలో కేంద్రం పూర్తిగా విఫలమైందని, కేంద్ర విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కోరారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదన్నారు. పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు భరోసా కల్పించకపోతే ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో నాయకులు గుమ్మడి క్రాంతి, భగత్ యాదవ్, అర్జున్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com



## కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా..
### -కేటీఆర్‌కు నందారం నరసింహా గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు.. ఘనంగా వేడుకలు..

పటాన్‌చెరు,జులై 24 (ప్రజా కలం) ప్రతినిధి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అమీన్పూర్‌లోని నందారం నరసింహ గౌడ్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,ఎన్ఎస్జీ యువసేన సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఐటీ రంగ అభివృద్ధికి,రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కేటీఆర్ కీలక పాత్ర పోషించారని అన్నారు.దేశ విదేశాల నుంచి భారీ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఆయన కృషి మరువలేనిదని కొనియాడారు కేటీఆర్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ ప్రజలకు మరింత సేవ చేసేలా భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,ఎన్ఎస్జీ యువసేన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ కార్మికులతో కలిసి భోజనం చేసిన కప్పర ప్రసాద్ రావు
### ఏడాదిగా నిలిచిపోయిన వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్

గజ్వేల్:24 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ కూరగాయల మార్కెట్‌లో పనిచేస్తున్న ( స్వీపర్లు) కార్మికులకు ఏడాది కాలంగా వేతనాలు అందకపోవడంతో బీజేపీ రాష్ట్ర అధికార



ప్రతినిధి కప్పర ప్రసాద్ రావు వారి సమస్యలను తెలుసుకొని కార్మికులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.బీఎంఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ మరాటి కృష్ణమూర్తి ద్వారా ఈ విషయం తెలుసుకున్న ఆయన మార్కెట్‌కు చేరుకుని కార్మికులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కప్పర ప్రసాద్ రావు మాట్లాడుతూ, కూరగాయల మార్కెట్‌లో పనిచేస్తున్న స్వీపర్లకు ఏళ్ల తరబడి కనీస వేతనాల కంటే తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని, ప్రస్తుతం ఆ తక్కువ వేతనాలనే ఏడాది కాలంగా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు తమ కుటుంబాలను పోషించుకోవడమే కష్టంగా మారిందని పేర్కొన్నారు.ప్రభుత్వం,సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి కార్మికులకు బకాయి వేతనాలు విడుదల చేయడంతో పాటు కనీస వేతనాల చట్టం ప్రకారం వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ స్వీపర్ల సంఘం అధ్యక్షురాలు లక్ష్మి,ఉపాధ్యక్షులు యాదగిరి,లక్ష్మి, సుగుణ,రాజమణి, రాజమల్లు తదితర కార్మికులు పాల్గొన్నారు.

## గౌరారం పోలీస్ స్టేషన్ సందర్శించిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

గజ్వేల్ నియోజకవర్గం:24 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలలోని విద్యతో పాటు సమాజంపై అవగాహన,చట్టాల పట్ల గౌరవం,పౌర బాధ్యత పెంపొందించాలనే లక్ష్యంతో సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం తునికి ఖల్సా ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శుక్రవారం గౌరారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా గౌరారం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ జె.ఆరోగ్యం విద్యార్థులకు పోలీస్ శాఖ విధులు, ప్రజల భద్రత కోసం పోలీసులు అందించే సేవలు, చట్టాలను ఉల్లంఘించినప్పుడు ఎదురయ్యే శిక్షలు, నేరాల నివారణలో ప్రజల పాత్ర, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలనే అంశాలను సులభమైన భాషలో వివరించారు.పోలీస్ స్టేషన్‌ను ప్రత్యక్షంగా సందర్శించిన విద్యార్థులు అక్కడి పనితీరును ఆసక్తిగా పరిశీలించారు. ఇప్పటి వరకు సినిమాలు, టెలివిజన్‌లలో మాత్రమే చూసిన పోలీస్ వ్యవస్థను ప్రత్యక్షంగా చూడడం కొత్త అనుభూతిని కలిగించిందని తెలిపారు. సమాజంలో బాధ్యతాయుతంగా మెలగడం, చట్టాలను గౌరవించడం ఎంత ముఖ్యమో ఈ పర్యటన ద్వారా తెలుసుకున్నామని వారు పేర్కొన్నారు.విద్యార్థుల్లో క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, చట్టాలపై అవగాహన పెంపొందించడంలో ఈ క్షేత్ర పర్యటన ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భన తమ జీవితంలో చిరస్మరణీయ అనుభవంగా మిగిలిపోతుందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.క్షేత్ర పర్యటనకు సహకరించిన గౌరారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ జె. ఆరోగ్యం, ఏఎస్ఐ పోచ గౌడ్‌తో పాటు పోలీస్ సిబ్బందికి విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పులిరాజు, ఉపాధ్యాయులు మంజుల రెడ్డి, రుక్మిణి,జరినా,ఫర్హీన్,పూజతో పాటు 3, 4, 5వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.





# గజ్వేల్ అభివృద్ధికి బ్రేక్..!
### -కేసీఆర్ దృష్టికి పట్టణ సమస్యలు
### -బోనాల ఉత్సవాలకు ఆహ్వానం.. త్వరలో గజ్వేల్ పర్యటన: కేసీఆర్

గజ్వేల్24 జూలై 2026 (ప్రజా కలం ప్రతినిధి):

సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)తో గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం శుక్రవారం సమావేశమైంది.ఈ సందర్భంగా గజ్వేల్‌లో జరగనున్న బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని కేసీఆర్‌ను ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ త్వరలో గజ్వేల్‌లో పర్యటిస్తానని తెలిపారు. “వచ్చే ప్రభుత్వం మన ప్రభుత్వమే. గజ్వేల్‌లో దాదాపు 95 శాతం అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. మిగిలిన 5 శాతం పనులను కూడా మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి చేసుకుందాం” అని ఆయన పేర్కొన్నారు.అనంతరం గజ్వేల్ పట్టణంలో గత రెండున్నరేళ్లుగా నిలిచిపోయిన అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపల్ పాలకవర్గం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లింది. ముఖ్యంగా కోటమైసమ్మ––క్యాసారం రహదారి, రింగ్ రోడ్డు సహా పలు కీలక అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. పట్టణంలో నెలకొన్న సమస్యలు, భవిష్యత్ అభివృద్ధి కార్యాచరణపై కేసీఆర్ పాలకవర్గంతో సుదీర్ఘంగా చర్చించారు.గజ్వేల్ అభివృద్ధిని మళ్లీ గాడిలో పెట్టేందుకు కృషి చేస్తామని, పట్టణాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి తీసుకువస్తామని ఆయన భరోసా ఇచ్చినట్లు సమావేశంలో పాల్గొన్న నాయకులు తెలిపారు.ఈ సమావేశంలో ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్––ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్‌పర్సన్ కల్యాణ్కర్ పద్మాబాయి నర్సింగరావు, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, జుబైర్ పాషా, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మోడీ జాగ్రత్త. జెన్ జెడ్ తరంతో పెట్టుకోవద్దు-కేటీఆర్ హెచ్చరిక
### పరీక్షలపై చర్చ చేసే మోడీ, విద్యార్థుల సమస్యల పై మౌనం ఎందుకు?
### రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆపగలరు..కానీ దేశంలో సమస్య ను పట్టించుకోరు..
### విద్యార్థి లోకం పక్షాన పోరాడుతామని స్పష్టం
### ఇందిరా పార్క్‌లో విద్యార్థుల ధర్నా




హైదరాబాద్, జూలై 24 (ప్రజా కలం ప్రతినిధి)

మారుతున్న కాలాన్ని బట్టి తరం, స్వరం రెండూ మారుతున్నాయని, ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికైనా జాగ్రత్తగా ఉండాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారకరామారావు హెచ్చరించారు. ఇందిరా పార్క్ వేదికగా బీ ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన లో పాల్గొని విద్యార్థులకు తమ మద్దతు తెలిపారు. వారిపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.నేపాల్‌లో యువత తిరగబడితే ఏకంగా ప్రభుత్వమే కూలిపోయిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.?లడఖ్ హక్కుల కోసం ఉద్యమిస్తున్న ప్రముఖ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన దీక్షను ఈడీ, సీబీఐ భయాలతో దేశంలోని ఏ ఒక్క ప్రధాన మీడియా సంస్థ చూపించలేదని కేటీఆర్ మండిపడ్డారు. అయినప్పటికీ,తమకు సోషల్ మీడియా ఉందనే ధైర్యంతో విద్యార్థులు, యువత రాజీలేని పోరాటం చేస్తున్నారని చెప్పారు. ప్రధాని మోడీ అనవసరంగా +వల్గ తరంతో పెట్టుకుంటున్నారని, యువత శక్తిని తక్కువగా అంచనా వేయవద్దని ఆయన స్పష్టం చేశారు.

నీట్ లీకేజీతో పాటు పలు సమస్యలు..దేశంలో ఎన్ఈఈటీ లీకేజీలు మాత్రమే కాకుండా అనేక సమస్యలు నెలకొన్నాయని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతీ పౌరుడు స్వరమెత్తాల్సిన అవసరం ఉందని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరుగుతున్న విద్యార్థి ఉద్యమం ఏ ఒక్క రాజకీయ పార్టీ, జెండా లేదా నాయకుడి కోసం కాదని, తమ న్యాయమైన హక్కుల కోసం యువత కదం తొక్కుతోందని స్పష్టం చేశారు.ఒక తండ్రిగా,బాధ్యతాయు తమైన పౌరుడిగా మన పిల్లల భవిష్యత్తు కోసం ప్రజా ప్రతినిధులు, ప్రజలు వారికి అండగా నిలవాలని సూచించారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే నాడు కెసిఆర్,బిఆర్ఎస్ ప్రజా ఉద్యమాలను నిర్మించినట్లు పేర్కొన్నారు.ప్రజా పోరాటాల పట్ల తమ పార్టీకి ఎల్లప్పుడూ అత్యున్నత గౌరవం ఉందని తెలిపారు. విద్యార్థుల పవిత్ర పోరాటాన్ని రాజకీయ జెండాలతో మలినం చేయవద్దని కోరారు.ఢిల్లీలో శాంతియు తంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై దాడులు జరగడం అత్యంత విచారకరమని, ఆ దృశ్యాలు చూసి తన కళ్లలో నీళ్లు తిరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ విజ్ఞప్తులు,నిరాహార దీక్షల ద్వారా సాధించినట్టే, ఉద్యమాలకు ప్రభుత్వాల నుంచి జవాబుదారీతనం ఉండాలని డిమాండ్ చేశారు.

ప్రశ్నిస్తే కేసు,దాడులు..

కేంద్ర ప్రభుత్వంను ప్రశ్నించే వారిపై ఐటీ, సీబీఐ, ఈడీ వంటి సంస్థలను వేటకుక్కల్లా ప్రయోగిస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపానని చెప్పుకునే ప్రధాని మోదీ,దేశంలో లక్షలాది మంది విద్యార్థులు రోడ్డెక్కినా నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. పరీక్షలపై చర్చలు జరిపే ప్రధాని, విద్యార్థుల సమస్యలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. సోషల్ మీడియా, వాట్సాప్ యూనివర్సిటీలు, ఇన్స్టాగ్రామ్ ద్వారా అజెండాలు నడిపే మీడియా నాటకాలు ఇక సాగవని, మోదీ ప్రభుత్వం యువత అనే కొరివితో తలపడిందని హెచ్చరించారు.

విద్యార్థుల ఆగ్రహం ముందు ఏ ప్రభుత్వం నిలవలేదని, భారత దేశ నిర్మాణంలో యువతే కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.కేంద్రం దిగివచ్చే వరకు ఈ పోరాటానికి బిఆర్ఎస్ అండగా ఉంటుందని, రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో విద్యార్థులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే లు, మాజీ మంత్రులు,యువ నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు




## ఉచిత డయాబెటిక్ శిబిరం విజయవంతం చేయాలి
### - లయన్ కుమారస్వామి
### కౌన్సిలర్ గోలి మమత సంతోష్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

గజ్వేల్:24 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో శుక్రవారం ఉచిత డయాబెటిక్ శిబిరం.పోస్టర్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు డాక్టర్ కుమారస్వామి ఆధ్వర్యంలో గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్ తాటి రాములు సౌజన్యంతో వారి కుమారుడు డాక్టర్ తాటి అఖిల్ జన్మదినం సందర్భంగా డాక్టర్ తాటి సౌమ్య అఖిల్ పర్యవేక్షణలో ఉచిత మధుమేహ(డయాబెటిక్) శిబిరం 26 జులై ఆదివారం రోజున గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద ఉదయం నుండి నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గజ్వేల్ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు,మానవ సేవే మాధవ సేవా అంటూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ లయన్ తాటి రాములు ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ శిబిరం ఏర్పాటు చేయడం అభిందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి, లయన్ తాటి రాములు,లయన్ దొంతుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ
### -ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కార్మికులకు బిఎమ్మెస్ అండగా ఉంటుంది
### -కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడం బాధాకరం
### - బిజెపి అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్ రావు

గజ్వేల్:24 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ మేధ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ జిల్లా రమేష్ గుప్త సౌజన్యంతో



గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో విధులు నిర్వహించే కార్మికులకు తొలి ఏకాదశి పండుగ సామాగ్రి, నిత్యవర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ అధికార ప్రతినిధి కప్పెర ప్రసాద్ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ మార్కెట్ కార్మికులకు దాదాపు ఒక సంవత్సరం నుండి వేతనాలు ఇవ్వకపోవడం బాధాకరం,వెంటనే వారికి వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, కార్మికులకు అండగా భారతీయ మజ్దూర్ సంఘ్ ( బి ఎం ఎస్) ఉంటుందని,బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరాఠీ కృష్ణమూర్తి కోరిక మేరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు, మార్కెట్ లో పని చేసే కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించకుంటే త్వరలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాంరెడ్డి,పేర్ల శ్రీనివాస్, లయన్ పరమేశ్వర చారి,గుడాల రాధాకృష్ణ, మల్లేశం గౌడ్,తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్‌కు కేసీఆర్ దంపతుల జన్మదిన ఆశీస్సులు వ్యవసాయ క్షేత్రంలో మొక్క నాటిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

హైదరాబాద్, జూలై 03 (ప్రజా కలం ప్రతినిధి)

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఆయన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వచనాలు అందించారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఫౌండర్ జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపుమేరకు కేటీఆర్ కుటుంబసభ్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షు, కుమార్తె రియాన్షి తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు, నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద బిఆర్ఎస్ విద్యార్థి విభాగం చేపట్టిన ధర్నాకు కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద పోరాడుతున్న యువతకు మద్దతుగా, కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కేటీఆర్ ఈ ఏడాది తన జన్మదిన వేడుకలకు దూరంగా ఉన్నారు. ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన నేరుగా ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్నారు.

